www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 బుధవారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

రంగారెడ్డి। 27, నవంబర్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 6 సంచిక: 178, పేజీలు: 12, వెల: రూ.5/-



## ఖర్గేను కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 26:

ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ను మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.

## మాగనూరు స్కూళ్లో వికటించిన మధ్యాహ్న భోజనం

- 21మంది విద్యార్థులకు అస్వస్థత..
- వారం రోజుల్లో వరుసగా రెండో ఘటన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



నారాయణపేట,నవంబర్26(వెలుతురు): నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మిగతా..2లో

## మళ్లీ బీఆర్ఎస్‌లోకి ఆరూరి రమేష్?

- మళ్లీ పార్టీ మారతారని జోరుగా ప్రచారం



హైదరాబాద్, నవంబర్ 26(వెలుతురు): బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ పార్టీ మారతారనే ప్రచారం జరుగు తోంది. అరూరి తిరిగి బీఆర్ఎస్ బాట పడుతున్నారనే ప్రచారం మిగతా..2లో

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

- ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు
- బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం
- కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



న్యూఢిల్లీ, నవంబర్ 26(వెలుతురు): ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు మిగతా..2లో

## పెరుగుతున్న చలి తీవ్రత

### సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలుగా నమోదు

హైదరాబాద్, నవంబర్ 26 (వెలుతురు): తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ఎకువగా ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో మిగతా..2లో

## జర్నలిస్టులపై మీకెందుకంత కక్ష..?



- డబ్బులు చెల్లించి కొనుక్కున్నా ఇండ్ల స్థలాలు రాకుండా చేస్తారా?
- సుప్రీం తీర్పుకు ముమ్మాటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులే కారణం
- జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేస్తారా?
- మేనిఫెస్టో హామీ మేరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాల్సిందే
- ప్రభుత్వ విచక్షణ అధికారాన్ని ఉపయోగించి జర్నలిస్టులను ఆదుకోవాల్సిందే
- లేనిపక్షంలో జర్నలిస్టులతో కలిసి ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టిస్తాం
- జర్నలిస్టులారా ఆందోళన చెందకండి
- మీకు అండగా మేం ఉంటాం
- బీజేపీ అధికారంలోకి రాగానే జేఎన్జే సొసైటీ సహా అర్హులందరికీ ఇండ్ల స్థలాలిస్తాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్...

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 26:

జేఎన్జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరం. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందే. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ తోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణం. 17 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌజింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారు. నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయి. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరం. ఇండ్ల స్థలాలడిగితే మిగతా..2లో



## విమానాశ్రయాల ఏర్పాట్లకు సహాయం అందించాలి

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసిన సీఎం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎంలు
- పాల్గొన్న రాష్ట్ర మంత్రి, ఎంపీలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 26:

తెలంగాణలో రెండో రాజధాని నగరంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌లో విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన అనుమతులను మంజూరు చేయడంతో పాటు తక్షణం పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఆ విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన 253 ఎకరాల భూ సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ.205 కోట్లను భారత విమానయాన సంస్థ (-AAI) కి అందజేసినట్టు తెలిపారు.

తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి .రాష్ట్రానికి చెందిన అందుబాటులో ఉన్న ఎంపీలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసి చర్చించారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందని ముఖ్యమంత్రి వివరిస్తూ, వరంగల్‌తో పాటు పాల్వంచ, అంతర్గాం, ఆదిలాబాద్‌లలో ప్రతిపాదిత విమానాశ్రయాల గురించి కేంద్ర మంత్రికి నివేదించారు.

వరంగల్‌తో పాటు మిగతా ప్రాంతాల్లో విమానాశ్రయాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై వారితో చర్చించారు. ఒక విమానాశ్రయం నుంచి మరో విమానాశ్రయానికి 150 కి.మీ దూరం ఉండాలన్న నిబంధన అడ్డురాదని, ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ సంస్థ నుంచి నిరభ్యంతర పత్రం పొందిన అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. మిగతా..2లో

## బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణదాస్ అరెస్ట్

- తీవ్రంగా ఖండించిన భారత్

న్యూఢిల్లీ, నవంబర్ 26(వెలుతురు): బంగ్లాదేశ్‌లోని హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణదాస్‌ను అరెస్ట్ చేయడం, ఆయనకు బెయిల్ నిరాకరించడంపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్?లోని హిందువులు, మైనార్టీలకు భద్రత కల్పించాలని అధికారులను కోరింది. చిన్మోయ్ కృష్ణదాస్ మిగతా..2లో




## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5 లక్షల మందికి ఉద్యోగాలు

- రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాల కల్పన
- రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 26(వెలుతురు):

పదేళ్లలో రైల్వే శాఖ 5లక్షల ఉద్యోగులను రిక్రూట్ చేసుకుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.. గత దశాబ్ద కాలం (2014 -2024)లో రైల్వే శాఖ ఐదు లక్షల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసిందని, ఇది అంతకు ముందు దశాబ్దం (20042014) కంటే ఎక్కువగానే ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం తెలిపారు. నాగ్‌పూర్‌లోని అజనీ రైల్వే గ్రౌండ్‌లో జరిగిన ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ సదస్సులో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం 12,000 జనరల్ కోచ్‌లు ఉత్పత్తిలో ఉన్నాయని, రానున్న మిగతా..2లో



## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

- రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదే
- ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతది
- ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం..
- కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందే
- మీటింగులలో కేసీఆర్‌ను తిట్టటమే సిఎం పని
- దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు..
- ప్రజల దగ్గరకు పోతే జనాలు సీఎంను ఛీ కొట్టే పరిస్థితి
- కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది
- నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం..
- కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి.
- సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్



సిరిసిల్ల, నవంబర్ 26(వెలుతురు): ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. మిగతా..2లో

## డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్ల వెల్లడి

హైదరాబాద్,నవంబర్26(వెలుతురు):

సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన మిగతా..2లో



## పేదలకు ఉపాధి గ్రామాల్లో అభివృద్ధి

- అదిలాబాద్ శాసనసభ్యుడు పాయల శంకర్

ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 26:

నిరుపేదలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందని అదిలాబాద్ శాసనసభ్యుడు పాయల శంకర్ అన్నారు ఉపాధి హామీ నిధులతో పంచాయతీ అంగన్వాడి భవనాల నిర్మాణం చేసుకోవచ్చని ఆయన అన్నారు మంగళవారం జైనథ్ మండలంలోని ఆశింపూర్ అదిలాబాద్ మండలంలోని రామాయలో పంచాయతీ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు గ్రామాలకు వెళ్లే రోడ్లతోపాటు వ్యవసాయ భూములకు వెళ్లే పానాది రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు



పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు.. ప్రజల మేలుకోరి వారికి సేవ చేసే నాయకులను ప్రజలు గుర్తుపెట్టుకుంటారని దీనికి మహారాష్ట్ర ఎన్నికలే ఉదాహరణ అని మిగతా..2లో



## గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అభివృద్ధికి రక్షణ శాఖ భూములను కేటాయించాలి

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం
- 222 ఏక్కరాల భూములను బదలాయింపు చేయాలని కోరిన సీఎం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 26:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన మూసీ పునరుజ్జీవంలో భాగంగా హైదరాబాద్ నగరంలోని ఈసా, మూసా నదుల సంగమ స్థలంలోని బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు అభివృద్ధి కోసం రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్రానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

మహాత్మాగాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటిచెప్పే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రాజెక్టు వివరాలను కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్రానికి చెందిన అందుబాటులో ఉన్న ఎంపీలు అనిల్‌కుమార్ మిగతా..2లో

## మాగనూరు స్కూల్లో వికటించిన మధ్యాహ్న భోజనం

మొదటిపేజీ తరువాయి..
మరోసారి మధ్యాహ్న భోజనం వికటించి 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు రోజు మాదిరిగానే మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం తిన్న తర్వాత 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో వెంటనే వారిని మాగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.
గత బుధవారం ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారణాలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో మురళీధర్‌రెడ్డి, భోజన నిర్వహణ ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బాపురెడ్డిలను సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్యా సంచాలకుడు ఈవీ నర్సింహారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆ పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేశారు. ఆ ఘటన మరువక ముందే మరో 21 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం గమనార్హం. నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంతులు, కడుపునొప్పితో 30 మంది విద్యార్థులు జిల్లా దవాఖానాలో చేరిన దుస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదని విమర్శించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని అన్నారు. మాటలే తప్ప చేతలు లేని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలవ్వాలని.. ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలని ప్రశ్నించారు.

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

మొదటిపేజీ తరువాయి..
జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌టైన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎం కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలను వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌నే కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో కూడా మాట్లాడుతామని చెప్పారు.

## గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అభివృద్ధికి రక్షణ శాఖ భూములను కేటాయించాలి

మొదటిపేజీ తరువాయి..
యాదవ్ ,రామసహాయం రఘురాం రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి ,కడియం కావ్య ,కుందూరు రఘువీర్ తదితరులతో కలిసి సీఎం ఢిల్లీలో మంగళ వారం రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ను కలిశారు. బాపూ ఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం (మెడిటేషన్ విలేజ్), చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం (Statue of Peace), మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పేదలకు ఉపాధి గ్రామాల్లో అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..
ఆయన అన్నారు ఎవరు ఎన్ని కల్లిబొల్లి మాటలు చెప్పినా ప్రజలు భాజపాను విశ్వసించి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని ఆయన అన్నారు ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు రాజ్యాంగ విలువలు కట్టుబడి అధికారంలోనే నాయకులైన పనిచేయాలని అని అన్నారు కొంతమంది విల్లర మల్లర వ్యవహారాలకు పాల్పడుతున్నారని అన్నారు అలాంటి వారిని రాజ్యాంగం శిక్షించే అధికారం కూడా ఇచ్చిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..
డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్లు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ఆక్షేపించారు. కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ ఛైర్మన్.. తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్ పై ఇంజినీర్ల సంతకాలు తీసుకున్న కమిషన్ వాటిని స్వాధీనం చేసుకొంది. బుధవారం మరో 18 మంది ఇంజినీర్లను కమిషన్ విచారించనుంది.

## పెరుగుతున్న చలి తీవ్రత

మొదటిపేజీ తరువాయి..
9.3 డిగ్రీలు నమోదయింది. అదేవిధంగా న్యాల్కల్‌లో 9.6 డిగ్రీలు, గుమ్మడిదలలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇక మెదక్ జిల్లా శివ్వంపేటలో 10 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.2 డిగ్రీలు నమోదయింది. సోమవారం రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రికార్డయిన విషయం తెలిసిందే. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవ్వాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

# మళ్లీ బీఆర్ఎస్‌లోకి అరూరి రమేష్?

మొదటిపేజీ తరువాయి..
జరుగుతోంది. బీజేపీ కార్యక్రమాల్లో ఆయన పెద్దగా పాలుపంచుకోకపోవడం ఈ ప్రచారానికి ఊతం ఇస్తున్నాయి.దాదాపు పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగి, ఎంపీ ఎలక్షన్స్ కు ముందు బీజేపీలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ యూటర్న్ తీసుకోబోతున్నారా? కాషాయ కండువా వదిలి మళ్లీ కారు ఎక్కనున్నారా? వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇప్పుడు ఇదే చర్చ జోరుగా నడుస్తోంది. బీజేపీ నుంచి లోక్ సభ బరిలో నిలిచిన ఆయన.. ఆ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కడా సరిగా కనిపించకపోవడం, పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాలుపంచుకోకపోవడం ఆయన పార్టీ మారబోతున్నారనే ప్రచారానికి కారణం అయ్యాయి. దీంతో మళ్లీ ఆయన బీఆర్ఎస్ కండువా కప్పుకోబోతున్నారనే చర్చకు దారితీశాయి. అధికారికంగా అరూరి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడక పోయినా స్థానిక సంస్థల ఎన్నికలకు కాస్త అటుఇటుగా ఆయన పార్టీ మారడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఇదే విషయం గురించి ఆయన తన సన్నిహితులతో చర్చించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అరూరి రమేష్ 2009 ఎలక్షన్స్ టైమ్‌లో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆ తరువాత తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థిగా 2014 లో పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కొండేటి శ్రీధర్ పై దాదాపు 86 వేల ఓట్లకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. ఆ తరువాత 2018 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పగిడిపాటి దేవయ్యపై 99 వేలకు పైగా ఓట్లు సాధించి బంపర్ మెజారిటీతో గెలుపొందారు. ఇలా రెండు సార్లు రికార్డు మెజారిటీతో విజయం సాధించిన ఆయన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో లక్షకు పైగా మెజారిటీ సాధిస్తాననే ధీమాతో బరిలో నిలిచారు. కానీ వ్యక్తిగతంగా ఆయన క్యాడర్ పై ఉన్న వ్యతిరేకతతో పాటు కాంగ్రెస్ కు వచ్చిన హైప్ తో ఆయన చిత్తుగా ఓటమి పాలయ్యారు. దాదాపు 19,458 ఓట్ల తేడాతో అరూరి రమేశ్ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతిలో ఓటమి చవి చూశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత అరూరి రమేశ్ తన వ్యూహం మార్చుకున్నారు. ఎలాగైనా పవర్‌లో ఉండాలనే ఉద్దేశంతో ఎంపీగా పోటీ చేసేందుకు నిర్ణయించు కున్నారు. కానీ బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే లాభం లేదనే ఉద్దేశంతో నాటకీయ పరిణామాల నడుమ బీజేపీలో చేరారు. అనుకున్నట్టు గానే బీజేపీ నుంచి ఎంపీ టికెట్ తెచ్చుకుని వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలిచారు. ప్రధానిగా మోదీకి ఉన్న క్రేజ్, క్షేత్ర స్థాయిలో బీజేపీకి పెరిగిన ఓటు బ్యాంక్‌తో ఎంపీగా గెలుపు తనదే నని భావించారు. కానీ పార్టీ మారినా క్షేత్రస్థాయిలో ఆయనతో పాటు ఆయన అనుచరులపై ఉన్న వ్యతిరేకత, అసెంబ్లీ ఎన్నికలతో కాంగ్రెస్ కు పెరిగిన బలం వల్ల ఆయన లోక్ సభ ఎన్నికల్లో కూడా ఓటమి చెందారు. వరంగల్ ఎంపీగా డాక్టర్ కడియం కావ్య గెలవగా.. ఆయన రెండో స్థానానికి పరిమితం అయ్యారులోక్ సభ ఎన్నికల తర్వాత అరూరి కొంతకాలం పార్టీ జిల్లా నేతలు, కార్యకర్తలతో టచ్ లోనే ఉన్నారు. ఈ మధ్య కాలంలో మాత్రం పార్టీ కార్యక్రమాలకు పూర్తిగా దూరం ఉంటున్నట్టు తెలిసింది. మహారాష్ట్ర ఎన్నికల్లో పార్టీ హై కమాండ్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు అక్కడ పని చేసిన ఆయన.. జిల్లాలో మాత్రం బీజేపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటు న్నట్టు టాక్ నడుస్తోంది. పార్టీ కార్యక్రమాల గురించి ఆయనకు సమాచారం ఇచ్చినా అంటిముట్టనట్టే ఉంటు న్నట్టు పార్టీ నేతల్లోనే చర్చ జరుగుతోంది. వివిధ సందర్భాల్లో పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మారెడ్డి, గంట రవి నిర్వహించిన కార్యక్రమాలు, మీడియా సమావేశాలకు సమాచారం ఇచ్చినా ఆయనసరిగా స్పందించడం లేదనే ప్రచారం జరుగుతోంది. అరూరికి సమాచారం ఇచ్చినా ఆయన మాత్రం ఏ కార్యక్రమానికి హాజరవడం లేదని ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు చెబుతుండటం గమనార్హం.కారణాలు ఏవైనా అరూరి రమేష్ యూటర్న్ తీసుకోబోతున్నారనే చర్చ నియోజకవర్గంలో జోరుగా నడుస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ఆయన గులాబీ కండువా కప్పుకుంటారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ మళ్లీ యాక్టివ్‌గా అడుగులు వేస్తుండటం, వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇంతవరకు బీఆర్ఎస్ నేతలెవరూ ఆయన స్థానాన్ని భర్తీ చేయకపోవడంతో అరూరి కారు పార్టీ వైపు ఆలోచిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇదిలాఉంటే మహారాష్ట్ర ఎన్నికల తరువాత వరంగల్‌కు వచ్చి శుభకార్యాలు, సంతాప కార్యక్రమాలకు హాజరవుతున్న ఆయన పార్టీతో సంబంధం లేకుండా తన వ్యక్తిగత క్యాడర్‌ను బలోపేతం చేసుకుంటున్నారనే టాక్ నడు స్తోంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగినా ఇబ్బందులు తలెత్త కుండా అందరినీ కలుపుకుపోయే ప్రయత్నం చేస్తున్నట్టు తెల్సింది. కాగా ఆయన పార్టీ మారే వ్యవహారం అంతా తూచ్ అని కొందరు కొట్టిపారేస్తున్నా.. పంచాయతీ ఎలక్షన్స్ కు రిజల్ట్స్‌ను బట్టి ఆయన బీఆర్ఎస్‌వైపు అడుగులు వేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగు తోంది. ఇదివరకు ఆయన బీఆర్ఎస్ నుంచి బీజేపీ లోకి చేరుతున్న సమయంలో కూడా ఇలాగే ప్రచారం జరగగా.. పార్టీ మారే విష యాన్ని ఆయన పలుమార్లు ఖండించారు. తాను పార్టీ మారబోయేది లేదంటూ ప్రెస్ మీట్‌లు పెట్టి చెప్పుకొచ్చారు. కానీ చివరకు నాటకీయ పరిణామాల నడుమ ఆయన ఊహించినట్టుగానే బీజేపీ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు కూడా అరూరి రమేష్ విషయంలో అదే జరుగుతుందనే టాక్ నడుస్తుండగా.. ఎవరి వాదన నిజమవుతుందో చూడాలి.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

మొదటిపేజీ తరువాయి..
కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని.. నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టినరోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నేరెళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్లు బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని.. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదనన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు.హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాల్నా అంటున్నాడని.. తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారని.. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమన్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళ్లు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. ఆ తిట్లు విన్నాక రోషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. మనం పిలుపునిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలే సంవత్సరీకం పెట్టే పరిస్థితి ఉందన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ లేనప్పుడే మనకు తెలుస్తుందన్నారు. అదే విధంగా ఇప్పుడు గ్రామ గ్రామాన కేసీఆర్ గురించే మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో నాచారంలోని చెప్పుల దుకాణం, హుజుర్‌నగర్‌లో నాయీ బ్రహ్మణుడి షాప్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగిస్తుంటే వాళ్లు కేసీఆర్ ఎక్కడ ఉన్నావంటూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఎప్పుడు ఎలక్షన్ వస్తుందా? కాంగ్రెస్ ను ఎప్పుడు పాతర పెడదామా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.2001 నుంచి ఇక్కడ జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండానే ఎగిరిందని.. మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ప్రజల్లో కేసీఆర్ పట్ల ఎనలేని వాత్సల్యం, ప్రేమ ఉందన్నారు. దాన్ని ఎలా అనుకూలంగా మలుచుకోవాలన్నదే మనం చేయాల్సిన పనన్నారు. మనుషులుగా మనం కూడా తప్పులు, పొరపాట్లు చేసి ఉండవచ్చని.. వాటి నుంచి ఏం నేర్చుకున్నా మన్నదే ముఖ్యన్నారు. ఆనాడు 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో' అని కేసీఆర్ ఏ విధంగా తెలంగాణ తెచ్చారో గుర్తు చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష చేయాల్సి ఉందన్నారు. తెలంగాణ తెచ్చిన దానికన్నా కేసీఆర్‌కు వచ్చే పెద్ద పేరు ఇంకేమీ లేదన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు, తెలంగాణ రైతులు, నేతన్నలు, వృద్ధులు, తెలంగాణ ప్రజానీకానికి మేలు జరగాలంటే కేసీఆర్ కావాలన్నారు. విడిపోతే.. చెడిపోతాం అంటూ మొన్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక నినాదం బాగా పాపులర్ అయ్యిందని.. మనం కూడా ఎన్నికలు వస్తే విడిపోకుండా జాగ్రత్త పడాలని.. లేకపోతే అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ మీద గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని.. కేసీఆర్ మాత్రమే తెలంగాణ మట్టి మనిషి అవుతాడని.. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీ మనుషులేనన్నారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆనాడు తెలంగాణ ఇయ్యాక తప్పని పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ అని.. నవంబర్ 29, 2009 నాడు కేసీఆర్ అనే బక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2వ తేదీ ఎంత ముఖ్యమో.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపు అయిన దీక్షా దివస్ నవంబర్ 29 అంతే ముఖ్యమన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు పదకొండు రోజులు జరిగిన దీక్ష కారణంగా అనివార్యంగా తెలంగాణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఏ రోజైతే తెలంగాణ ప్రకటన వచ్చిందో అదే డిసెంబర్ 9వ తేదీని విజయ దివస్‌గా జరుపుకుందామన్నారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ నాయకులను పార్టీ మారాలని చెబుతున్నారట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రాజ్యాంగ దినోత్సవమని.. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్–3 ద్వారానే తెలంగాణ సాధ్యమైందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఆయన చూపిన బాటలోనే బోధించు, పోరాడు, సమీకరించు అన్న విధానంలోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు.

## విమానాశ్రయాల ఏర్పాట్లకు సహాయం అందించాలి

మొదటిపేజీ తరువాయి..
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిపాదిత విమానాశ్రయ ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేనందున ప్రత్యామ్నాయంగా పాల్వంచలో



950 ఎకరాలు గుర్తించినట్టు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఆ భూమి వివరాలు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అందజేశామని, వెంటనే విమానాశ్రయ ఏర్పాటుకు తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు.పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి విమానాశ్రయ నిర్మాణానికి అనువుగా లేదని ఏఏఐ ప్రీ–ఫీజుబిలిటీ సర్వేలో తేలిన విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, అందుకు ప్రత్యామ్నాయంగా అంతర్గాంలో 591.24 ఎకరాలు గుర్తించామని, దానిపై తదుపరి చర్యలు చేపట్టాలని మంత్రి రామ్మోహన్ నాయుడు ను కోరారు.ఆదిలాబాద్‌లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉందని, పూర్తి స్థాయి కార్యకలాపాల విస్తరణకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమని, అదనంగా అవసరమైన భూమిని సేకరించి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కలిసిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,రామసహాయం రఘురాం రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి కడియం కావ్య , కుందూరు రఘువీర్ రెడ్డి లు ఉన్నారు.

## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5 లక్షల మందికి ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి..
కాలంలో మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. 2004%–2014 మధ్య రైల్వే రిక్రూట్‌మెంట్ సంఖ్య 4.4 లక్షలు అని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. భారతీయ రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టడాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు. ఇది అంతకుముందెన్నడూ జరగలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బిఎల్ భైరవ, సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ధరమ్‌వీర్ మీనా, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ నీను తదితరులు పాల్గొన్నారు. పార్లమెంటులో అడుగుపెట్టే ముందు రాజ్యాంగానికి తలవంచాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంజ్ఞను కూడా వైష్ణవ్ అభినందించారు. రాజ్యాంగం పట్ల గౌరవం ప్రతీకాత్మకతకు మించినది.. అది ఆయన చర్యలో ప్రతిబింభిస్తుందన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ కృషిని స్మరించుకునే సావనీర్‌ను వైష్ణవ్ ఆవిష్కరించారు. ముందుగా దీక్షాభూమిలోని సెంట్రల్ మెమోరియల్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రెండు రోజుల సదస్సు ఇవ్వాల్టితో ముగియనుంది.

## జర్నలిస్టులపై మీకెందుకంత కక్ష..?

మొదటిపేజీ తరువాయి..
లాఠీలతో కొట్టించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలు. నేటి సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్వాక, నిర్లక్ష్య ఫలితమే. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికొస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టుల చేసిన తప్పేమిటి? ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష? పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా?
నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అద్దె కట్టలేక, పిల్లలు ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు.ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమైనాయి. ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో క్రుషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అట్లాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అట్లాకాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరా బాద్ లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం.

## బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణదాస్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..
అరెస్టుకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న మైనార్టీలపై దాడులు ఆందోళనకరమని వ్యాఖ్యానించింది. "బంగ్లాదేశ్ సమ్మిలిత్ సనాతన్ జాగ్రన్ జోటే ప్రతినిధి, హిందూ నాయకుడు చిన్మోయ్ కృష్ణదాస్‌ను అరెస్టు చేయడం, బెయిల్ నిరాకరించడం పట్ల తీవ్ర ఆందోళనతో ఉన్నాం. బంగ్లాదేశ్?లో మైనార్టీల ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడులు జరిగాయి. అలాగే చోరీలు, దేవతా విగ్రహాలు, దేవాలయాలు ధ్వంసం జరిగాయి. వాటికి సంబంధించి అనేక కేసులు నమోదయ్యాయి. అలాంటి సంఘటనలకు పాల్పడినవారు పరారీలో ఉన్నారు. శాంతియుతంగా న్యాయబద్ధమైన డిమాండ్లను కోరే హిందూ నాయకుడిపై ఆరోపణలు చేయడం దురదృష్టకరం" అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్‌లో చిన్మోయ్ కృష్ణదాస్‌ను అరెస్ట్ చేయడంపై ఇశా ఫౌండేషన్ అధినేత జగ్గీ వాసుదేవ్ స్పందించారు. "ప్రజాస్వామ్యయుత దేశం మతతత్వ, నిరంకుశ దేశంగా మారడం వల్ల ఎలా విచ్ఛిన్నమవుతుందో చూస్తున్నాం. ప్రజాస్వామ్యం విలువలను అర్థం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. మతం, జనాభా ఆధారంగా హింసించడం ప్రజాస్వామ్య దేశాల మార్గం కాదు. దురదృష్టవశాత్తు మన పొరుగు దేశం ప్రజాస్వామ్య సూత్రాలను వదిలేసింది. పౌరులందరికీ వారి అవసరాలు, నమ్మకాల ప్రకారం జీవించే హక్కు ఉంది. అలాంటి ప్రజాస్వామ్య దేశాన్ని తిరిగి నిర్మించడం బంగ్లాదేశ్?లోని ప్రతి పౌరుడి బాధ్యత" అని జగ్గీ వాసుదేవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్ అక్టోబరు 30న బంగ్లాదేశ్‌లోని ఢాకాలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరచారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో చిన్మయ్ కృష్ణదాస్?పై కేసు నమోదు చేసిన పోలీసులు, ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్?లో సోమవారం అరెస్టు చేశారు. దాస్?ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసు డిటెక్టివ్ బ్రాంచ్ ప్రతినిధి రెజాల్ కరీం తెలిపారు. ఛటోగ్రామ్ పోలీస్ స్టేషన్?కు చిన్మయ్ కృష్ణదాస్?ను అప్పగించనున్నట్లు వెల్లడించారు. మరోవైపు, హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టును పలు హిందూ సంఘాలు ఖండించాయి. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశాయి.




## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు "భారత రాజ్యాంగ దినోత్సవ"శుభాకాంక్షలు: సీఎం రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 26:**
దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "భారత రాజ్యాంగ దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేశారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గనిర్దేశనంలో అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంతోభారతదేశంప్రపంచంలోనేఅతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతోందని అన్నారు. దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన రాజ్యాంగ నిర్మాతలను సంవిధాన్ దివస్ రోజున స్మరించుకోవడమే కాకుండా రాజ్యాంగ విలువలు కాపాడుతూ ఆ మహాశయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.ప్రతినిత్యం మన హక్కులు, బాధ్యతలను గుర్తుచేస్తూ అందరికీ సమానావకాశాలతో ప్రగతిపథంలో బాటలు వేయడానికి నిత్యస్ఫూర్తిగా నిలిచే మూలస్తంభం మన రాజ్యాంగమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.




## ఇందిరా పార్క్ వద్ద కార్మిక సంఘాల ధర్నా

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో. నవంబర్ 26:**
ఇందిరా పార్కు వద్ద ఐ ఎన్ టి యు సి తో సహా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ జరుప తలపెట్టిన నిరసన ధర్నా కార్యక్రమంను మంగళ వారం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ఐఎన్టియుసి నాయకులు,తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, జనక్ ప్రసాదు.అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ ఈ కార్యక్రమం లో మాట్లాడిన ప్రధాన కార్యదర్శిలు ఆర్డీ చంద్రశేఖర్,ఆదిల్ షరీఫ్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, రైతు సంఘం నాయకులు టీ సాగర్, శ్రీమతి పశ్యపద్మ , ప్రభాకర్ విశ్వ కిరణ్ కుమార్ ,బి వెంకట్,కే సూర్య, ఆర్.జనార్దన్, మల్లేశం గౌడ్, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, పెద్దవూరి బ్రహ్మయ్య, ఉపేందర్, ఇతర కార్మిక సంఘాల నాయకులు భారీగా తరలి వచ్చినారు.

## బడుగుల కోసం నిత్యం పోరాడుతున్న బీసీ నేత లింగంగౌడ్

సన్మానించి అభినందనలు తెలియజేసిన విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 26:**
75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈరోజు రవీంద్ర భారతిలో జరిగిన కవి సమ్మేళన కార్యక్రమంలో గత 20 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ను త విద్యా



మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్ అధ్యక్షతన రవీంద్ర భారతిలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కవి సమ్మేళన కార్యక్రమంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎప్పటికప్పుడు పోరాడుతున్న నన్ను గుర్తించి నన్ను సన్మానించినందుకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి గారికి మరియు బడే సాబ్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో బీసీల రాజ్యాధికారం కోసం సామాజిక న్యాయం కోసం పనిచేస్తానని లింగంగౌడ్ తెలిపారు.




## నిన్న వాంకిడి.. నేడు మాగానూరు.. రేపు..?

- రాష్ట్రంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల భోజనాల్లో ఎంజరుగుతుంది
- వంట వార్పు సమయంలో శుభ్రతలు లేని కారణంగా
- ప్రభుత్వ సరఫరా చేసిన వంట సామగ్రి నాణ్యత లోపాలు
- సంఘటనల నేపథ్యంలోనైనా ప్రభుత్వం స్పందిస్తుందా

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 26:**
రాష్ట్రంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి రోజు రోజుకు దిగజారుతుంది. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. పైగా విద్యార్థులు తినే ఆహారం కలుషితం కావడం వల్లే విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా ఓ విద్యార్థిని మృతి చెందిన సంఘటన జరిగింది. కాగా మంగళ వారం నాడు నారాయణపేట జిల్లా మక్తల్ - మాగనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మిడే డే మీల్స్ లో ఫుడ్ పాయిజన్ జరిగింది. దీంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. కాగా మాగానూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని పలువురు విద్యార్థులకు వాంతులు.

తల, కడుపు నొప్పితో విలవిలలాడిన విద్యార్థులు అస్వస్థతకు గురైన వారిని మక్తల్ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. 20మంది పైగా విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. కాగా అధికారులు ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఇప్పటికే సోమవారం గిరిజన హాస్టల్ విద్యార్థిని మృతి చెందిన ఘటన మరువక ముందే మరో ఘటన చోటు చేసుకోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురైతున్నారు. అయితే కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని చౌదరి శైలజ అనే విద్యార్థిని ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన తెలిసిందే.

## నేడు సర్వేల్ గురుకుల విద్యాలయంను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కోమటి రెడ్డి

**వెలుతురు, మునుగోడు నియోజకవర్గం, నవంబర్ 26:**
తెలంగాణ రాష్ట్రంలో మొదటి గురుకుల విద్యా సంస్థ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సమస్థాన్ నారాయణపూర్ మండల పరిధిలోని సర్వేల్ గ్రామంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి, స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు ఏర్పాటు చేశారు. నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలోని మొట్టమొదటి గురుకుల పాఠశాలను నూతనంగా రూ . 20 కోట్లతో నిర్మించిన నూతన పాఠశాల భవనలను మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధ వారం నాడు ప్రారంభించనున్నారు. కాగా సర్వేల్ గ్రామంలో అ గ్రామ వాసి భూదానోద్యమ నాయకులు మద్ది నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పీవీ నరసింహా రావు సూచన మేరకు గురుకుల






విద్యాలయంను ఏర్పాటు చేశారు. 1971 వ సంవత్సరంలో 45 ఏ క్కరాల భూ సేకరణ స్థలంలో అప్పుడు నిర్మించిన విద్యాలయ భవనాలు శిథిలవ్యవస్థ లోకి వచ్చాయి దీంతో 20 కోట్ల వ్యయం తో నిర్మించిన నూతన విద్యాలయ భవనం నిర్మాణం ను ప్రారంభించి విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది.

## ఇఫీ వేదికలపై గుస్సాడి నృత్యం

**హైదరాబాద్ వెలుతురు 26 నవంబర్ 2024:**
గోండుల జీవన సంస్కృతిలో పురుడు పోసుకున్న గుస్సాడీ నృత్యం గోవాలో జరుతున్న 55వ ఇఫీ ఉత్సవాల్లో తెలంగాణ గిరిజన సంస్కృతీ పరిమళాలను నింపుతున్నది.. నవంబర్ 20 నుండి 28 వరకు 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (IFFI) IFFIES-TA గోవాలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

ఇఫీ భారతీయ చలన చిత్ర రంగంలో అత్యుత్తమ చిత్రాలను ఈ ఉత్సవాల్లో ప్రదర్శిస్తుంది.



భారతదేశం అంతటా కొత్త దృక్కోణాలు, విభిన్న కథనాలు మరియు వినూత్న చిత్ర శైలులను ప్రదర్శించడానికి ఒక వేదిక. అంతే కాకుండా అదే విదంగా IFFI భారతదేశంలోని అసామాన మైన సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా ప్రదర్శిస్తుంది.

ఇందులో భాగంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖసెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (గేయ మరియు నాటక విభాగం) ఈ అంతర్జాతీయ చలనచిత్ర వేదికలపై భారతదేశంలోని విభిన్న గిరిజన మరియు సాంప్రదాయ జానపద కళల నృత్య రూపాలను ప్రదర్శిస్తుంది.

ఈ ఉత్సవాల్లో భారతదేశం అంతటా ఉన్న 10 జానపద, గిరిజన మరియు శాస్త్రీయ నృత్య బృందాలను ఎంపిక చేసింది. ఈ జానపద బృందాలు ఇఫీ అంతర్జాతీయ వేదికపై ప్రదర్శిస్తు న్నాయి. ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శనల ద్వారా భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వైవిధ్యం మరియు శక్తివంతమైన సంప్ర దాయాలను పరిచయం చేస్తున్నాయి. ఈ ప్రతిష్టాత్మక వేదికలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణకు చెంది గోండు గోండు కళాకారులు గుస్సాడి నృత్యాన్ని ఇఫీ వేదికలపై ప్రద్యుస్తున్నారు.

ప్రత్యేకించి ఆదిలాబాద్ జిల్లా రాజగోండుల తెగ వారు పౌర్ణమితో మొదలై దీపావళి పండుగ వరకు పదిహేను రోజుల పాటు దండారి పండుగను జరుపుకుంటారు. ఈ సమయంలో



గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శిస్తారు.

ఈ గుస్సాడీ నృత్యం ఇప్పుడు తెలంగాణ తో పాటు పలు రాష్టాల నుండి విచ్చేసిన కళాకారులు ఈ ఉత్సవాల్లో తమ కళా రూపాలను ప్రదర్శస్తున్నారు..

ఇటువంటి గ్రామీణ గిరిజన మరియు జానపద కళారూపాలు IFFI 2024, గోవాలోని సిటా డే హెూటల్, కళా అకాడమీ, రవీంద్ర భవన్ మరియు శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం వంటి వివిధ వేదికలపై అలరిస్తున్నాయి. పలు రాష్టాలనుండే కాకుండా ఈ ప్రదర్శనలు ఇతర దేశాల నుండి వచ్చిన సినీ ప్రతినిధులు మరియు అభిమానులను ఎంతో ఆకట్టు కుంటున్నాయి. తెలంగాణ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అడీషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ నిర్దేశకత్వంలో సిబిసి, నోడల్ ఆఫీసర్ డా. జే. విజయ్ కుమార్ జీ "గోవా ఇఫీ "ఉత్సవాల్లో గుస్సాడి ప్రదర్శనలను సమన్వయం చేస్తున్నారు. గుస్సాడి కళాకారులు కనక సుదర్శన్, కుమ్రా సాయిరాజ్,

జుంగ్కా సంజయ్ కుమార్ ,మెస్రం, లక్ష్మణ్, సోయం రమేశ్, సిదం గోపాల్, ఆత్రం అర్జున్, కనక శ్రీకాంత్. ,మెస్రం నవనాథ్లు ఈ ప్రదర్శనల్లో పాల్గొంటున్నారు. తెలంగాణ గుస్సాడి తో పాటు హిమాచల్ ప్రదేశ్ ,కాశ్మీర్ ,ఒరిస్సా ,అస్సాం కర్ణాటక ,కేరళ, తమిళనాడు రాష్టాలకు చెందిన కళారూపాలను ఇఫీ ఉత్సవాల్లో ఈ నెల 28 వరకు ప్రదర్శిస్తున్నారు.






## ఏడాది పొడవునా రాజ్యాంగ దినోత్సవ సంబరాలు

- ప్రజలలో చైతన్య కార్యక్రమాలు

**వెలుతురు 26 నవంబర్, 2024:**
అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో 75 వ రాజ్యాంగ దినోత్సవంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు కోటేశ్వర్ రావు కోదాడ (నవంబరు 26, 2024) : రాజ్యాంగ విలువలు, హక్కులు పై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఏడాదిపాటు జాతీయ రాజ్యాంగ దినోత్సవ సంబరాలు నిర్వహించనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ జిల్లా సహాయ సంచాలకులు జి. కోటేశ్వర రావు తెలిపారు. మంగళవారం కోదాడ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన 75 వ జాతీయ రాజ్యాంగ దినోత్సవం ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల NSS ప్రోగ్రాం అధికారి ఎం. వేంకటేశ్వర రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు నిండిన సందర్భంగా ఏడాది పొడవునా అమృత మహెూత్సవాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకోవడంతో పాటు రాజ్యాంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడం ఈ సంబరాలు లక్ష్యం అని చెప్పారు. ప్రతి విద్యాసంస్థ నుంచి మొదలు అన్ని గ్రామాల్లో రాజ్యాంగ హక్కులపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

రాజ్యాంగ హక్కులు, బాధ్యతలు ప్రజలకు పూర్తిగా చేరువ అయ్యి సమాన అవకాశాలు అందరికీ అందినప్పుడే సంపూర్ణ అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది అని చెప్పారు. విద్యార్థులు రాజ్యాంగం అందించిన ఫలాలు సద్వినియోగం చేసుకొని సమాజ అభివృద్ధికి చొడకంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

NSS ప్రోగ్రాం అధికారి ఎం. వేంకటేశ్వర రావు మాట్లాడుతూ రాజ్యాంగం మౌలిక అంశాలు, ప్రత్యేకతలు గురుంచి వివరించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. విద్యార్థులతో రాజ్యంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రాజ్యాంగ రచన పై ప్రదర్శించిన బుర్రకథ విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో బోధనా సిబ్బంది, NSS వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మహాయుతిలో ముఖ్యమంత్రి పంచాయితీ

మహారాష్ట్ర సీఎం పదవిపై ఢిల్లీ పెద్దల కసరత్తు కొనసాగుతోంది. కానీ ఇప్పటి వరకు సీఎం పదవి కోసం పడిన పీటముడి వీడలేదు. చివరకు ఇది మహాయుతిలో ముసలం పుట్టిస్తుందా అనే అనుమానాలకు కలిగిస్తోంది. బీజేపీ- శివసేన మధ్య విభేదాలు వచ్చే అవకాశం ఉన్నదా అనే అనుమానాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ముఖ్యమంత్రిగా ఉన్న శివసేన నేత ఏక్‌నాథ్ షిండే, భాజపా తరఫున గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఉన్న దేవేంద్ర ఫడణవీస్ ఇద్దరూ కూడా ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం గట్టిగా పోటీపడుతున్నారు. కూటమి చీలికను ఎవ్వరూ కోరుకోవడం లేదు గానీ.. అనివార్యమైన పరిస్థితి వస్తే.. ఆ సంభావ్యతను తోసిపుచ్చలేమని పరిశీలకులు భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అత్యధికంగా 132 సీట్లలో విజయం సాధించింది. మహాయుతి కూటమిలో కూడా వారి వాటా ఎక్కువ. కాబట్టి వారికే ముఖ్యమంత్రి పదవి దక్కాలనేది పలువురి వాదన. ఏక్‌నాథ్ షిండేకు ఒక అవకాశం ఇచ్చారు గనుక.. ఇప్పుడు ఆయన కూడా అవకాశం బీజేపీకి ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని కొందరు అంటున్నారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే సత్తా ఫడణవీస్ కు ఉన్నదని ఆ పార్టీ వారు గట్టిగా పట్టుపడుతున్నారు. అయితే శివసేన వాదన ఇంకో రకంగా ఉంది. ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా ఉండగా తీసుకున్న నిర్ణయాలు, అందించిన సుపరిపాలన కారణంగానే మహాయుతి కూటమి ఘనవిజయం సాధించిందని, ఆ విషయాన్ని తోసిపుచ్చలేరని వారు అంటున్నారు. కాబట్టి షిండేనే కొనసాగించాలనేది వారి వాదన. షిండేని పక్కకు తప్పిస్తే గనుక.. భారతీయ జనతా పార్టీ మిత్ర పక్షాలను వాడుకుని, తాము బలపడిన తర్వాత వారిని కరివేపాకులా వాడుకుని వదిలేస్తుందని అనేక మంది చేసే ఆరోపణలే నిజమౌతాయని వారు చెబుతున్నారు. తద్వారా బీజేపీని డిఫెన్సులోకి నెడుతున్నారు. బలాబలాల ప్రకారంగా చూస్తే భారతీయ జనతా పార్టీకి 132 మంది సభ్యులున్నారు. అదే సమయంలో ఎన్సీపీకి ఉన్న బలం 41 స్థానాలు. శివసేన(షిండే) 57 స్థానాలలో గెలిచింది. పరిస్థితులు వికటిస్తే గనుక.. శివసేన లేకుండా కూడా ఎన్సీపీ మద్దతుతో భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేయగలుగుతుంది. అయితే అలాంటి నిర్ణయం భాజపాకు అపరిమితమైన చెడ్డపేరు తెచ్చిపెడుతుంది. వారి విశ్వసనీయత దెబ్బతింటుంది. అందుకే కేంద్రంలోని పెద్దలు అచితూచి అడుగులు వేస్తున్నారు. షిండే, ఫడణవీస్ ఇద్దరూ గట్టిగా పట్టుపడుతున్నందువల్ల.. మంగళవారమే కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావల్సి ఉండగా.. ఇంకా నిర్ణయం జరగలేదు. రాజీ కుదరకపోతే మైత్రిలో ముసలం పుడుతుందని కొందరు అంచనా వేస్తున్నారు.

## అదానీ అవినీతి-మోడీ సర్కారులో చలనం లేదు.

రాజ్యాంగ వ్యవస్థలను, విలువలను, కనీసమైన ప్రజాస్వామిక, నాగరిక సంప్రదాయాలను కూలదోయడంలో, ధ్వంసం చేయడంలో సంఘ్ పరివార్ చూపుతున్న శక్తి ఆశ్చర్యం గొలుపుతున్నది. ఇంతకన్న పతనం, ఇంతకన్న దుర్మార్గం, ఇంతకన్న నీచం సాధ్యమా అనుకున్న ప్రతిసారీ, దిగజారడానికి మరొకమెట్టు ఉందని సంఘ్ పరివార్ చూపుతున్నది.

ఈ పది సంవత్సరాలలో పార్లమెంటరీ రాజకీయ, అధికార, ఆర్థిక, విద్యా, సామాజిక, సాంస్కృతిక విలువల, న్యాయ వ్యవస్థలలో ప్రతి ఒక్కదాన్నీ కనీవినీ ఎరగనంత ధ్వంసం చేసి, వాటి అసలు స్వరూపం నుంచి తారుమారు చేసి, రూపంలో యథాతథంగా కనబడుతున్నప్పటికీ సారంలో డొల్లలుగా మార్చేసిన ఘనచరిత్ర సంఘ్ పరివార్ ది. మూడో దఫా అధికారం వచ్చిన తర్వాత మరింత నిస్సిగ్గుగా, మరింత దుర్మార్గంగా సాగనున్నదని సూచనలు కనబడుతున్నాయి. రెండో దఫా చివరిలో తన అనుంగు మిత్రుడు గౌతమ్ అదానీ అక్రమాలు బైటపడుతుండగా రక్షించడానికి ప్రారంభమయిన ఈ భారత్ తోడో కార్యక్రమం మూడో దఫా మొదట్లోనే మరొక మలుపు తిరిగి, సెబి వంటి స్వతంత్ర నియంత్రణా వ్యవస్థలను కూడా డొల్ల చేసే దిశగా ముందుకు సాగుతున్నది.



2023 జనవరిలో బైటపడిన అదానీ కంపెనీల స్టాక్ మార్కెట్ అక్రమాలలో ప్రధానమైనది. అన్న పేరుతో నడిచే కంపెనీల నుంచి తమ్ముడి కంపెనీల షేర్లలోకి అక్రమ నిధుల బట్వాడా జరిగిందనేది. దాన్ని భారత స్టాక్ మార్కెట్ పరిభాషలో రిలేటెడ్ పార్టీ ట్రాన్సాక్షన్ (సంబంధిత వ్యక్తుల లావాదేవీలు) అంటారు. అటువంటి లావాదేవీలు స్టాక్ మార్కెట్ వ్యాపారాన్ని తారుమారు చేసే, అక్రమాలతో నింపే అవకాశం ఉందని, అందువల్ల ఆ లావాదేవీలను నియంత్రించడానికి, అడ్డుకోవడానికి, ఆంక్షలు విధించడానికి స్వతంత్ర సంస్థ అవసరమనే భావనతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ ఛేంజెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) అనే నియంత్రణా సంస్థ ఏర్పడింది. భారత పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన ఈ చట్టబద్ధ సంస్థ కర్తవ్యం ప్రజల తరపున చిన్న మధ్యతరగతి మదుపుదారుల ప్రయోజనాలు రక్షించడం. స్టాక్ మార్కెట్ దిగ్గజాలు, కార్పొరేట్ సంస్థలు, సంపన్నులు తమ ఆర్థిక బలాన్ని ఉపయోగించి స్టాక్ మార్కెట్ ను అల్లకల్లోలం చేయకుండా, చిన్న మదుపుదార్ల సంపద కొల్లగొట్టకుండా చూడడం. భారత స్టాక్ మార్కెట్ల చేసులో కార్పొరేట్ దొంగ గొడ్లు పడి నాశనం చేయకుండా భారత పార్లమెంటులో ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేసిన కంచె అది. కాని ఆ కంచె దొంగ గొడ్ల మేతను చూసీ చూడనట్టు ప్రవర్తిస్తున్నద 2023 జనవరి హిండెన్ బర్గ్ నివేదిక ఆ గొడ్లు ఎక్కడ ఎట్లా మేశాయో ఉదాహరణలు చూపింది. అప్పటికి ఇంకా చేసును కాపాడవలసిన కంచె ఎందుకు కాపాడకుండా ఉండిపోయింది. అనే అమాయక ప్రశ్న దగ్గరికి మాత్రమే చేరాం. సంపద ఎక్కడి నుంచి వచ్చిందో, సక్రమ మార్గాలలో వచ్చిందో, అక్రమ మార్గాలలో వచ్చిందో చెప్పనక్కరలేని, పన్నులు చెల్లించనక్కరలేని, పన్ను రహిత దేశాలలో డొల్ల కంపెనీలు పెట్టిన అన్న, భారతదేశంలోని తమ్ముడి కంపెనీ షేర్లు కొని, కొన్నట్టుగా నటించి మాయ చేస్తుంటే పట్టుకోవలసిన నియంత్రణా సంస్థ ఎందుకు పట్టుకోలేదు అని అప్పటి ప్రశ్న. ఆ నివేదిక బైటపడగానే దేశంలో వ్యవస్థల విధ్వంస చిహ్నాలు మరొకసారి బైటపడడం మొదలయింది. నియంత్రణా సంస్థ తన తప్పును ఒప్పుకోకపోగా బుకాయింపులు మొదలుపెట్టింది. మసిపూసి మారేడు కాయ చేసిన రెండు నివేదికలనూ సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ మధ్యలో అధికారికంగా ప్రభుత్వ సంస్థలూ, అనధికారికంగా సంఘ్ పరివార్ సంస్థలూ గౌతమ్ అదానికి రక్షణ కావాచాలు తయారు చేశాయి. ఆ ప్రహసనం ఒక వైపు సాగిస్తూనే, మరొకవైపు హిండెన్ బర్గ్ పరిశోధనా సంస్థకే సంజాయిషీ నోటీసులూ, బోనెక్కించే ప్రయత్నాలూ, బెదిరింపులూ సాగించాయి. మహా ఘనత వహించిన భారత ప్రభుత్వ వ్యవస్థలు. ఈ తాటాకు చప్పుళ్లకు బెదరని హిండెన్ బర్గ్ తన పరిశోధనలు కొనసాగించి తీగ లాగుతూ డొంకలో ప్రవేశించింది. అసలు కంచెకే దొంగతనంలో భాగం ఉందని సాక్ష్యాధారాలు సంపాదించి, ఈ ఆగస్టో మరొక నివేదిక విడుదల చేసింది. ఈ కొత్త నివేదిక భారత ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రధానమైన నియంత్రణా యంత్రాంగపు అత్యున్నతాధికారులు ఎట్లా అదానీ ప్రయోజనాలు రక్షించడానికి, పనిలో పనిగా తమ పనులు చక్కబెట్టుకోవడానికి పని చేస్తున్నారో చూపించింది. ఈ క్రమంలో ఏడాదిన్నర కింద బైటపెట్టిన ఆర్థిక అరాచకత్వాన్ని, అవినీతిని, మహా కుంభకోణాన్ని, అంతిమంగా భారత ప్రజల సంపద లూటీని ప్రభుత్వమూ, ప్రభుత్వ పక్షమూ, దాని పరివారమూ, అధికార వ్యవస్థలూ పెంచి పోషిస్తున్నాయో చూపెట్టింది.

హిందూ ఐక్యత, దేశభక్తి, దేశాన్ని శక్తిమంతం చేయడం అనే ముసుగులతో సంఘ్ పరివార్ అసలు లక్ష్యం దేశ సంపదలను అంతకంతకూ ఎక్కువగా కేంద్రీకృతం చెయ్యడం, పిడికెడు మంది ప్రయోజనాల కోసం నూట నలభై కోట్ల ప్రజల ప్రయోజనాలను బలిపెట్టడం. సమాజం మీద, వనరుల మీద, సంపద మీద కొద్ది మంది అధికారాన్ని స్థాపించే, బలోపేతం చేసే విష విద్వేష విభజన వ్యూహం అది. మనుస్మృతి, వర్ణాశ్రమ ధర్మం, హిందుత్వ బ్రాహ్మణీయఫాసిజం కోరుకునే వ్యవస్థ అది. దానికి సామ్రాజ్యవాద దళారీ షోకులు అద్దుతున్న పాలన ఇది. తెల్లవారి లేస్తే ఈడి, సిబిఐ అంటూ హడావుడి చేసేవారు కన్నంలో దొంగలా దొరికిన అదానీ గ్రూపు అవినీతిని ఎందుకు విస్మరిస్తున్నట్టు? అదానీ గ్రూపు షేర్ల మాయాజాలం చేసినట్టు ఎన్నికల ముందు హిడెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. దానిపై విచారణ జరిపించాలని ఎంతగా కోరినా, పార్లమెంటు స్తంభించిపోయినా మోడీ సర్కారులో చలనం రాలేదు. సుప్రీంకోర్టు కూడా ‘సెబి’కి అప్పగించి వారి నివేదికతో సరిపెట్టింది. కానీ ఇప్పటికీ పూర్తి విచారణ జరిపి అన్నీ బయటపెట్టింది లేదు. ఈలోగా అన్నీ సర్దుబాటు చేసుకున్న అదానీ కంపెనీ వ్యాపారాలు వాటాల అమ్మకం మళ్లీ ఊపందుకున్నట్టు కథనాలు వచ్చాయంటే అంతా ఏలినవారి చలవే.

తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈమధ్య కాలంలో అదానీ ఆయన ప్రతినిధులు పర్యటించి పలు చర్చలు జరిపి కొత్తగా ఒప్పందాలు చేసుకున్నారు. గతంలో అదానీ అక్రమంగా రుణాలు సేకరించిందనీ, షేర్ల మాయాజాలం చేసిందనీ ఆరోపణలు వచ్చినపుడు కూడా ఇలాంటి వాదనలతోనూ సాంకేతిక సమర్థనలతోనూ సరిపెట్టారు. ఇప్పుడు ఈ వాదనలన్నీ కూడా అటే నడుస్తున్నట్టు కనిపిస్తుంది. దానివల్ల కూడా దేశానికి నష్టమే, ఎందుకంటే తప్పు చేసిన వాళ్ల పేర్లు బయటపెట్టకుండా కప్పిపుచ్చడమంటే బ్లాక్‌మెయిల్ చేయడానికి అవకాశం, తద్వారా మన ప్రయోజనాలు బలిపెట్టి తమ స్వార్థం సాగించుకోవడం జరగొచ్చు. కనుకనే దీన్ని ఇంతటితో వదలిపెట్టడం ప్రమాదకరం. సమగ్రమైన దర్యాప్తు జరిపి దోషులను శిక్షించడంతో పాటు వ్యవస్థలో లొసుగులు చక్కదిద్దడం అవసరం. శ్రీలంక, కెనడా, అస్ట్రేలియా, బంగ్లాదేశ్ వంటి దేశాల ప్రభుత్వాలు అదానీ ఒప్పందాలు రద్దు చేయడం, తనిఖీ చేయడం చూస్తున్నాం గానీ స్వదేశంలో మాత్రం ఆయన అక్రమాలు నల్లేరుమీద బండిలా నడిచిపోతున్నాయి, అయితే మోడీ సర్కారు కూడా ఎల్లకాలం అవినీతి కొండచిలువలను కాపాడలేదనేది స్పష్టం. దీన్ని అర్థం చేసుకోవడానికి, అశేష ప్రజానీకానికి అర్థం చేయించడానికి ఇంకా ఎన్ని రహస్యాలు బహిరంగం కావాలి.



- మారుపాక అనిల్ కుమార్

## మూసిపై బిజెపి కుంటి నిద్ర - బీఆర్ఎస్ కుంటి సాగు

# నాయకుల మాటల్లో మురికి కంపు పోలే..!

నీళ్లు-నిధులు-నియామకాల’ మీద ఆంధ్రవారి పెత్తనం సాగుతోందని, తెలంగాణ వారి పట్ల వివక్ష చూపుతున్నారనే ప్రచారంతో ప్రత్యేక తెలంగాణరాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తునసాగింది. ఆ ఉద్యమానికి సారథ్యంవహించిన వ్యక్తులు, శక్తులు స్వరాష్ట్రంవస్తే అందరికీ ఉద్యోగాలొస్తాయని, పల్లెలు సశ్యశ్యామలమవుతాయని, ధనిక రాష్ట్రమైన తెలంగాణలో అందరూ అభివృద్ధి చెందుతారని ప్రజలనునమ్మించారు. బి ఆర్ఎస్ గత పది సం: పాలనలో జరిగిన అనేక నిర్బంధాలు. సహజ వనరుల దోపిడీ, మితిమీరిన అవినీతి, బంధుప్రీతి. ప్రజలను అనేక రకాలుగా వేధింపులకు గురిచేసిందనేది నిర్వి వాదమైన అంశం. తిరిగి మూడవసారి కూడా ఇదే ప్రభుత్వం రాకూడదని కృతనిశ్చయంతో లక్షలమంది ప్రజాస్వామ్యవాదులు గత ఎన్నికల్లో , ఒక సంవత్సరం ముందు నుంచి రోడ్లకెక్కారు. ప్రజలలో స్పష్టంగా ఆగ్రహావేశాలు కనిపించాయి. రెండవది ఎన్నికలలో మద్యం, డబ్బులతో మరోసారి మోసపోతే పేద ప్రజలకు ఇక దిక్కు లేదని భయం కూడా సాధారణ ఓటర్లను వెంటాడింది. ఇచ్చినవాగ్దానాల్లో కూడా సరైన పరిధిలో నెరవేర్చని అసమర్థ బీఆర్ఎస్ ప్రభుత్వమని ప్రజలు ఆ పార్టీకి ఓట్లు వేయకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారు. ఇక అసలు విషయానికి వద్దాం. మూసినది కృష్ణానది ఉప నది. హైదరాబాద్ నగరం మధ్య నుంచి ప్రవ హిస్తూ పాత, కొత్త నగరాలను వేరుచేస్తూ ప్రవాహం సాగిస్తుంది. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలకు ఎంతగానో ఉపయోగ పడింది. మూసీ వికారాబాద్ జిల్లా అనంత గిరికొండల్లో పుట్టి నుంచి ప్రారంభమైనల్గొండ జిల్లా వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఇది రెండు ఉపనదులుగా విడిపోయి మూసీ, ఈసాలుగా నగరంవైపు వరద ఉధృతి పయ నిస్తుంది. మూసీపై ఏడు వంతెనలను గతంలో నిర్మించారు. వాటిలో పురానాపూల్, హైకోర్టు సమీపంలో నయాపూల్, డబీలురా, చాదర్ ఘాట్, అంబర్పేట, నాగోల్, ఉప్పల్ కలాన్ వద్ద ఉన్నాయి. 1908 సంవత్సరం సెప్టెం బరు 28 మంగళవారం రోజున నగరం ముని గిపోయింది. అఫ్జల్గంజ్ వద్ద నీటి మట్టం 11అడుగులకు చేరింది. మరికొన్ని ప్రాంతాల లో అంతకంటే ఎక్కువ చేరాయి. జన జీవనం స్తంభించింది. ఒకప్పుడు తాగునీరు, సాగునీరు అందించిన మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారింది. మూసీనది కారణంగా కృష్ణనది. సైతం కలుషితం అవుతుందని గత కొంత కాలం ఫిర్యాదులతో పాటు పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. మూసినది హైదరాబాద్. రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో 256 కిలోమీటర్ల మేర ప్రవహించి నల్గొండ జిల్లా దామరచర్ల మండ లంలోని వాడపల్లి దగ్గర కృష్ణాన దిలో కలుస్తుంది. 1908లో మూసీ బాగా పొంగిహైదరాబాద్లో భారీగా ప్రాణనష్టం కావడంతో ప్రసిద్ధ ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సలహాతో గండి పేట వద్ద ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను నిర్మిం చారు. 1960 వరకు ఈ జలాశయాలు నిండి ఉండడం వల్ల మూసీనది. నగరంలో స్వచ్ఛమైన నీటితో కళకళలాడుతూ ప్రవహిస్తూ ఉండేది. తర్వాత నగర డ్రైనేజీ నీటిని మూసీలోకి వదలడమే కాకుండా క్రమక్రమంగా కాటే దాన్, సనతనగర్, పటాన్ చెరువు. నాచారం ప్రాంతాల పరిశ్రమల నుంచి వెలువడే రసాయనాలు కూడా మూసీ నదిలో కలవడం మొదలైంది. మూసీ నది అనగానే నగర ప్రజలు, అధికారులు, రాజకీయ నాయ కులు, కొందరు మేధావులు బాపూఘాట్ నుంచి నాగోల్ వరకే వీక్షిస్తారు. ఈ 21 కిలోమీటర్ల దూరంలోని మూసీ నదిని శుద్ధిచేయాలనే ప్రయత్నాలుగతంలోజరుగుతూవచ్చాయి. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. మూసీకి ఒక సువిశాలమైన పరీవాహక ప్రాంతం ఉన్నది. దాదాపు 200 గ్రామాల్లో ఈ నీరు నిజాం పరిపాలనలో నిర్మించిన బ్రహ్మాండమైన ‘కత్వా’ వ్యవస్థ ద్వారా పంపకం అవుతుందన్న విషయం విస్మరించారు. హైదరాబాద్ నుంచి 200 కిలోమీటర్ల దూరంలో సూర్యాపేట కేతేపల్లి దగ్గర 1963లో మూసీ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. ఈ ప్రాజెక్టు కింద దాదాపు 40 వేల ఎకరాల భూమి సాగుబడిలో ఉంది. ఉప్పల్ నుంచి మూసీ నది దాదాపు 135 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. ఈ ప్రయాణంలో నది నీరు కొన్ని వందల హైదరాబాద్ నడిబొడ్డు నుంచి ప్రవహించే మూసీ నదిలోని కాలు ష్యాన్ని శుభ్రపరచి, నగర ప్రజలకు, నగరానికి వచ్చే సందర్శకులకు కనువిందుగా ఉండేట్టు, నదిని సుందరీకరిస్తా మని గత ప్రభుత్వం ప్రకటించింది. పనులు కూడా ఆరంభమ యినట్టు పత్రికల్లో వార్తలు వచ్చినాయి . తెలంగాణ ఉద్యమం సమయంలో మూసీగురించి ప్రస్తావించి, గత ప్రభుత్వాలన్నీ మూసీ నది గురించి పట్టించుకోకుండాదానిని దుర్గంధ భూయిష్టంగాతయారు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో టిడిపి ప్రభుత్వం “నందనవనం” పేరుతో జైకానిధులను సహా చేశారు అనేది నగ్నసత్యం. ఇక తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత మూసీ నదిని శుద్ధీకరించి సుందరంగా తయారుచేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడిన మూడు సంవత్సరాలకు (2017, ఆగస్టు) ‘మూసీ అభివృద్ధి కార్పొరేషన్’ ఏర్పరచి, ఒక చైర్మన్ని నియమించి, కార్యాలయాన్ని ప్రారం భించారు. నిజానికి మూసీ నది ప్రక్షాళన గురించి గత నాలుగుదశాబ్దాలుగా ప్రభుత్వంలోని పెద్దలు మాట్లాడుతూనే ఉన్నారు. కానీ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత మాత్రమే మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటై, మూసీ ప్రాజెక్టుప్రకటన జరిగింది. గత28సంవత్సరాల కాలంలో మూసీ సుందరీకరణ పేరుతో రూ. 847 కోట్లు ఖర్చు పెట్టారు. గతంలో మూసీ అభి వృద్ధి కార్పొరేషన్ రూ. 15,884 కోట్ల బడ్జెట్తో కార్యక్రమాలు గత ప్రభుత్వం ప్రకటించింది. మూసీ నదిలో ప్రవహించే మురుగునీరు శుభ్రం చేయడానికి 65 మురు గునీటి శుద్ధి ప్లాంట్లు నిర్మిస్తామని మూసీ ఒడ్డున రోడ్డు, పార్కులు నిర్మి స్తామనిబీ గొప్ప యాత్రాస్థలంగా చేస్తామని ప్రకటించారు. నగరంలో బాపూఘాట్ నుంచి నాగోల్ వరకు మూసీకి ఇరువైపులా గోడ నిర్మించడా నికి సర్వే మొదలుపెట్టారు. పన్నెండు వందల ప్రదేశాలలో మూసీ కబ్జా లకు గురైందని గుర్తించారు. కబ్జాదారుల నుంచిభూమినివిడిపిస్తామని కూడా ప్రకటించారు. మూసినదిగ్రామాలను స్పృశిస్తూ చెరువులను నింపుకుంటూ పోతుంది. హుస్సేన్ సాగర్, హిమాయత్ సాగర్ రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయిన తర్వాత నిజాం ప్రభుత్వం ఒకబ్రహ్మాండమైన నీటిపారుదల వ్యవస్థను మూసీనదికి అనుసంధానం చేస్తూ ఏర్పాటుచేసింది. దాన్ని ‘కత్వా’ నీటిపారుదల వ్యవస్థ అంటారు. నదిలో ప్రవాహానికి అడ్డంగా, తక్కువ ఎత్తులో ఈ కత్వాలునిర్మించారు. వీటి దగ్గర ఆగిన నీరు పక్కన ఏర్పరచిన తూము ద్వారా కాలువలోకి వెళ్లి గ్రామాల్లో చెరువులు నింపుకుంటూ ప్రయాణిస్తుంది. అన్ని కాలువలు గ్రావిటీ ద్వారానే పారుతుంటాయి. ఈ వ్యవస్థలో కరెంటు వాడకం ఉండదు. రూపాయి ఖర్చు లేకుండా నీరు ప్రవహి స్తుంది. ఉప్పల్ నుంచి మూసీ ప్రాజెక్టు వరకు 24 కత్వాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది కత్వాలు, నల్గొండలోని 16 కత్వాల ద్వారాదాదాపు 250 గ్రామాల్లో చెరువులు నిండుతున్నాయి. అప్పటి ప్రభుత్వం25 వేల ఎకరాల సాగు కోసం పథకం వేశారు. కానీ ఇప్పుడు దాదాపు 40వేల ఎకరాలు సాగులోకి వచ్చింది. ప్రజలు స్వచ్ఛందంగా గ్రామాలకు

కాలువలు తవ్వుకున్నారు. ఇంకా కొత్త కాలువలు తవ్వుతూనే ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సరిహద్దులో ఉన్న మక్త అనంతారం దగ్గరమూసీనదిపై బునాదిగాని కాలువ, పిలాయిపల్లి కాలువ అనే రెండుకాలువలు పది సంవత్సరాలుగా తవ్వుతున్నారు. ఇంకా చివరి ఆయకట్టువరకు పనులు జరగవలసి ఉంది. బునాదిగాని కాల్వకిందబీబీనగర్, బోన్ గిరి, వలిగొండ మండలం కొండూరు, ఆత్మకూరు మండలంలోని 20గ్రామాల చెరువుల్లోకి నీళ్ళు పోతాయి. అలాగే పిల్లాయిపల్లి కాలువ ద్వారాపోచంపల్లి, చౌటుప్పల్ మండలంలోని 30 గ్రామాలకు మూసీ నీటినిఅందించే ఏర్పాటు జరుగుతుంది. ఒకప్పుడు హైదరాబాద్ నగరానికి తాగునీళ్లిచ్చిన మూసీ నది ఇప్పుడు కాలుష్యం, ఆక్రమణలతో జీవం కోల్పోయింది. జనాలు



పెరిగారు, నివాసం పేరిటనదినిరెండుపక్కలనుంచీఆక్రమించే శారు. మూసీ నాలాలపై బంగ్లాలు కట్టేశారు. మూసీని బాగు చేస్తామని సర్కారు పెద్దలు చేస్తున్న ప్రకటనలు, ఇస్తున్న హామీలన్నీ మాటలకే పరిమి తమైపోయాయి. ఎన్నికలు వచ్చినప్పుడల్లా కొత్తగా హామీలు ఇవ్వడం, మూసీని ప్రక్షాళన చేస్తామని, సుందరంగామారుస్తామని పెద్ద పెద్ద ప్రకటనలు చేయడం.. ఆ తర్వాత ఎట్లాంటి చర్యలు చేపట్టకుండా గాలి కొదిలేయడం రివాజుగామారిపోయింది. 1980 వరకు మూసీలో కాలుష్యం తక్కువగా ఉండడం వల్ల పంటలు బాగా పండేవి. హైదరాబాద్లోని డ్రైనేజీ నీరు మూసీలోకివెళ్లిన తర్వాతచాలా ఆశ్చర్యంగా పంటల దిగుబడి పెరిగింది. కానీ క్రమక్రమంగా పారిశ్రామిక వ్యర్థాలను మూసీలోకి వదలడం మొదలైంది. ముందుగా కాలుష్యకారక మైన పరిశ్రమల కాటేదాన్లోని బిస్కెట్ కర్మాగారాల నుంచి వ్యర్థాలను, ఆ తర్వాత పటాన్చెరువు, సనతనగర్, నాచారంలోని పరిశ్రమల నుంచి వెలువడే రసాయనిక వ్యర్థాలను శుద్ధి చేయకుండా నేరుగా మూసీలోకి వదలడం మొదలైంది. మూసీపరీవాహకప్రాంతాల్లోని భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. వరి పంట

దిగుబడి బాగా తగ్గిపోయింది. వడ్లలో కాలుష్య తాలు శాతం పెరిగింది. చెరువుల్లోని చేపలు చచ్చిపోవడం మొదలైంది. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, ఎందరో శాస్త్రవేత్తలు మూసీ నీటి నమూనాలు పరీ క్షించి నివేదికలు కరపత్రాలు ప్రచురించారు. ఇక్కడ పండించిన ఆకుకూరల్లో రసాయ నాల అవశేషాలు ఉన్నాయని, ఈ ప్రాంతంలో సేకరించిన పాలల్లో కూడా రసాయనాలు కనబడుతున్నాయని నివేదికలు బైటపెట్టాయి. ఒకప్పుడు నగరానికి తాగునీటిని ఇచ్చిన మూసీలో ఇప్పుడు మొత్తం డ్రైనేజీ నీళ్లే పారుతున్నాయి. నదిలోకి వచ్చే వాటర్ చానళ్లన్నీ అర్థమణలకు గురయ్యాయి ఏదేక్షగా పశువుల కళేబాలు కలుషితమైన వ్యర్థాలను వేస్తున్నారు, హైదరాబాద్లో ప్రతిరోజు ఉత్పత్తయ్యే 1,300 ఎంపల్లీల మురుగునీటిలో 600 ఎండల్లీలనే శుద్ధి చేసి మూసీలోకి వదులు తున్నట్టు అధికారులు చెబుతున్నారు. కానీ భారీగా ఫ్రైనేజ్, ఇండస్ట్రియల్ చేస్టేజీ నదిలో కలుస్తోందని ఎన్విరాన్మెంట్ ఎక్స్పట్లు స్పష్టం చేస్తున్నారు. గతంలో హైదరాబాద్ బిట్స్ పిలానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ సుమన్ కపూర్ మూసిపై అధ్యాయం చేశారు. నదిలో కలుస్తున్న మురుగుతో నది బేసిన్లోని భూగర్భ ఇలాలు విష కుల్యంగా మారాయని తేల్చారు. మూసి వెంబడి శెవరేజ్ ప్లాంటేషన్ ఏర్పాటు చేసి మురుగునీటిని శుద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు ఇప్పటి అదుల్లోకి కఠోరడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ నీటిలో 24 రసాయన కాలుష్య పదార్థాలు కరిగిపోయి ఉన్నాయని, అందులో క్రోమియం, సైనైడ్ లాంటి విషరసాయనాలు కూడా ఉన్నాయని నివేదికలు తెలుపుతున్నాయి. ఇవి కాకుండా నీటిలోకరగకుండా ఉండే అల్కాలిన్స్, సీసం, ఇనుము, ప్లాస్టిక్, అయోడిన్, సిమెంట్ లాంటి ఖనిజాలు కూడా ఉన్నట్లు పరిశోధన ఫలితాలు తెలియ జేస్తున్నాయి. మూసీసుందరీకరణ పనులు ప్రారంభమయినప్పటి నుంచి కింద ఉన్న పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. కత్వాలకు సంబంధించిన చిన్న నీటిపారుదల వ్యవస్థను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఇంతభయంకరంగాఉన్నకాలుష్యాన్నినివారించడానికిచర్యలుచేప ట్టలేదనివాపోతున్నారు. ఇక బిజెపి ప్రభుత్వం గతంలో2014లో అమెరికాలోని మేడిసన్ స్వేర్ నుంచి అక్కడి భారత కమ్యూనిటీని ఉద్దేశించి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడుతూ, గంగానది గొప్పదనాన్ని వివరించారు. మనంగంగానదినిశుభ్రపరిచే కార్యక్రమాన్ని పూర్తి చేయగలిగామంటే అది దేశంలోని నలభై శాతం మంది ప్రజలకు సహాయం చేసినట్టే. కాబట్టి గంగానదిని శుభ్రపరిచే కార్యక్రమం కూడా ఒక ఆర్థిక ఎజెండాగానే భావించాలంటూ ఆ రోజున ప్రధాని స్పష్టం చేశారు. ప్రధాని ఆశయాన్ని సాకారం చేయడానికి ప్రభుత్వం నమామి గంగే పేరుతో సమగ్రమైన గంగానది పరిరక్షణకార్యక్రమాన్ని ప్రారంభించింది. స్వచ్ఛమైననీటితోకళకళలాడేలాచేయడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దీనికి సంబంధించిన కార్యాచరణ విధానానికి కేంద్ర మంత్రివర్గంఆమోదం తెలిపింది. 2019-2020వరకు రూ. 20,000కోట్లను వెచ్చించి నదిని పరిశుభ్రపరచాలని నిర్ణయించారు. ఈ బడ్జెట్ గతంలో కేటాయించిన బడ్జెట్ కంటే నాలుగు రెట్లుఎక్కువ. ప్రధానమంత్రి అయిన పదకొండేళ్లకు కూడా ఒక నది ప్రక్షాళనను పూర్తి చేయలేదు. దాని నుంచి ఏం నేర్చుకోవాలి? సబర్మతీ నదీ ప్రక్షాళనకు వందల కోట్ల రూపాయలు వెచ్చించిన తర్వాత కూడా దేశంలోనే కలుషితమైన నదుల్లో రెండో స్థానంలో సబర్మతి నది ఉన్నదని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) 2022లో నివేదిక ఇచ్చింది. గతఆగస్టు 8న ఇచ్చిన ఒక రాతపూర్వక సమాధానం ప్రకారం- ‘నమామి గంగేలో గత పదేళ్లలో బిజెపి ప్రభుత్వం రూ. 32070 కోట్లతో 5,28230 కిలోమీ టర్ల సీవరేజీ నెట్వర్క్ కలుపుకొని రోజుకు 6,217.15 మిలియన్ల లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసేందుకు 200 మురుగుశుద్ధిప్రాజెక్టులనుప్రారంభించారు. కానీ ఇప్పటి వరకు కేవలం120ఎస్టిపిలు మాత్రమే పూర్తయ్యాయి. రోజుకుసుమారు 324155 మిలి- యన్ లీటర్ల మురుగు నీటినే శుద్ధిచేస్తున్నారు అనేది నగ్నసత్యం. కుంటి సాగుతో నిద్రపోయిన కిషన్ రెడ్డికి ఈ విషయం తెలియదా.. ఒక పక్కన గతంలోఅంబర్పేట్ఎమ్మెల్యేగా. ఇప్పుడు పార్లమెంట్ సభ్యునిగా కేంద్రమంత్రిగా పనిచేస్తున్న కిషన్ రెడ్డి మూసి కబ్జాలకు గురవుతుంటే చూస్తూ కూర్చొని ఇప్పుడు మాత్రం ఆ పేద ప్రజల పట్ల సానుభూతి చూపించడం ఒకరోజు నిద్రపోవడంఎంతవరకు సబబు మేధావులు ప్రశ్నిస్తున్నారు.

సబర్మతి నది టూర్ కేటీఆర్ గతంలో హడావుడి

గుజరాత్లోని సబర్మతినది తరహాలో మూసి సుందరీకరణ పేరిట గత మంత్రి కేటీఆర్ హడావుడి చేశారు అనేది నగ్నసత్యం కాదా... 2016 జీహెచ్ఎంసీ ఎన్నికల టైంలో మూసీ అభివృద్ధిపై హామీలు గుప్పించారు. ఆ ఎల క్షన్లలో గెలిచా 2017 మేయర్ అధికారులతో కలిసి సబర్మతి ప్రాంతంలో పర్య టించారు. తర్వాతి నెలలోనే కానీ సుమారు ఏడు సంవత్సరా లుగా దాటినా పనులు నత్త నడకన జరుగుతున్నాయి. మూసి ప్రక్షాళం, సుందరీకరణ ఆరేండ్లలో రూ. 1.400చోట్లు కేటా బబంచినట్టు చెప్పిన సర్కారు.. గత ఏడాది జనవరి నాటికి రూ. 2కోట్లే ఖర్చు చేసింది ఇందులో మూసీ డే వలప్ మెంట్ కార్పొరేషన్ జీతభత్యాలు, డ్రోన్ సర్వేల చేసింది మూసి కార్పొరేషన్ అకౌంట్ కు సర్కారు నుంచి ఎన్ని విధులు వచ్చాయో ఏ ఆఫీసర్ దగ్గర కూడా సమాధానం లేదు. ఇక మూసీ కార్పొ రేషన్ రాజకీయ పునరావన కేంద్రంగా విమర్శలు ఉన్నాయి. తొలి చైర్మన్‌గా ప్రేమ్ సింగ్ రాథోడు నియమించగా, రెండేళ్లలో రెడీ చేసిన ప్రణాళికలను చూసింది లేదు. సంతకాలు చేసింది లేదన్న ఆరోపణలున్నాయి. తర్వాత కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేసిన డి సుధీర్ రెడ్డికి పదవిచ్చారు. మంత్రి పదవి రాలేదన్న నిరాశలో ఉన్న ఆయనకు రివర్ ఫ్రంట్ చైర్మన్బాధ్యతలు ఇచ్చారనిఆపార్టీవర్గాలు చెప్పున్నాయి. ఇక కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి తీసు కొంటున్న ఈచర్యలు అధికశాతం ప్రజలు మద్దతు పలుకు తున్నారు. కానీ ఈ పదవులు మనుషులు శాశ్వతంకాదు. ప్రభుత్వాలు మారినప్పుడో, నేతలు మారినప్పుడో ప్రాధాన్యతలు, విధానాలు మారిపోతాయి. అందుకే ఈ చిన్ననీటి వనరులను కాపాడేందుకు శాశ్వత ప్రణాళికలు, చట్టం రూపొందించాలి. క్షేత్రస్థాయిలో ఈ చిన్న నీటివనరులు ఆక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన గోడలు, కంచె నిర్మించాలి. ఎన్ని ఆక్రమణలు తొలగించినా పూర్వస్థితి, నీటి నిల్వసామర్థ్యం తీసుకురావడం సాధ్యమయ్యే పనికాదు. ఉన్న కుంటలు చెరువులనుమరింత లోతు తవ్వించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేఅవకాశాలను పరిశీలించాలి. వీటన్నింటికంటే ప్రధానంగాఈ చిన్న నీటి వనరుల్లో ఏ పరిస్థితుల్లోను మురికి నీరుకలవకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలి. సాధ్యమైనచోట్ల గోదావరి, కృష్ణా నదుల నీళ్లుతో నింపే ప్రయత్నంచేయాలి. అవకాశంలేని ప్రాంతాల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టి ఈ కుంటల్లోకి మళ్లిం చాలి. బోరుబావుల్లో నీటిమట్టం పెరిగి ఇవి ఊట చెరువు లుగా ఎంతగానో పనిచేస్తాయి.

అంతేకాదు వేలాది కోట్ల రూపాయలతో చేపట్టతలపెట్టిన’ మూసీ’ సుందరీకరణకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరగా ఉంటుంది. ఈ లక్ష్యం నెరవేరాలంటే ఎంతో దృఢసంకల్పం కావాలి. అందుకు చిన్న నీటి వనరుల రక్షణ కోసంమరింత పటిష్టమైన చట్టం అవసరం. హైడ్రాతో భవిష్యత్ తరాలకు మేలు జరగాలని సీఎంలక్ష్యంగాపెట్టుకున్నారు. తమిళనాడు, కేరళ, హిమాచల్ ప్రదేశ్ ,బెంగుళూరు. కేరళ. ముంబాయి. ఢిల్లీ. బీహార్. ఆంధ్రప్రదేశ్. ఒరిస్సా. ఉత్తరాఖండ్ వంటి పరిస్థితులు మన దగ్గర రాకుండాముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. హైడ్రా టార్గెట్ కూడా ఇదేఅంటూ ఉన్నతాధికారులు చెప్తున్నా

రు. అయితే లేక్ పరిరక్షణ కోసంప్రభుత్వం ప్రత్యేక నిధులను కూడాకేటాయించాలని భావిస్తున్నది. గత సమైక్య ప్రభుత్వాలు ఈ దిశగా కృషి చేయకపోవడంతోనే ప్రస్తుతం ఈ పరిస్థితిని ఎదుర్కొవాల్సి వస్తుందనిసీఎం తన రివ్యూలలో వెల్లడించారు. ఇంకా చెప్పాలంటేముఖ్యమంత్రిరేవంత్తన రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకునేందుకు, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీసేం దుకే ఈ సంస్థను ఏర్పాటు చేశారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇలాంటి వ్యాఖ్యానాలు, కామెంట్లన్నింటికీ చెక్ పెట్టాలంటే ఆక్రమణదారులు ఎంతటివారైనా సరే, వదిలిపెట్టకుండా కూల్చివేతలు కొనసాగిం చటం ద్వారా హైడ్రా తనచిత్తశుద్ధినినిరూపించుకోవాల్సి ఉంటుంది. రాజకీయ ప్రమేయం కాని, లేని నిఖార్సయిన సంస్థ అనే విధంగా అది తన సత్తా చాటాలి. తద్వారా ఇది పొలిటికల్ ‘హైడ్రా’మా కాదని చెప్పగలగాలి. అలా చాటగలిగినప్పుడే ప్రభుత్వానికి, హైడ్రాకు ప్రజల మద్దతు ఉంటుంది. గరానికి మంచినీటిని అందించిమూసీ నదిప్రక్షాళన విషయంలో మురికిరాజకీయాలు కాకుండామూసీ నది నీరు అందరూ మరోసారి తాగునీరు, సాగునీటిగా ఉప యోగించే వరకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనాఉంది.

హైడ్రాతో సంబంధం లేకపోయినా హైదరాబాద్లోని మూసీ పరివాహక ప్రాంతంలో నాలాల పక్కనున్న సుమారు 11 వేల వేల కుటుంబాలను కూడా తరలించనున్నారనే వార్తలు వెలువడుతున్న వేళ... వారందరికీ నష్టపరిహారం, పునరా వాసం తదితరాంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాగించి, పరిష్కరించాల్సిన అవసరముంది. అలాగే హైదరాబాద్ నడి మధ్యలో గల మలక్పేట్ రేస్ కోర్స్ దాదాపు 130 ఎకరాలు ఉన్న ఈ రేస్ కోర్స్ 100 ఎకరాల్లో ఉర్దూ యూనివర్సిటీ కట్టి 30 ఎకరాల్లో నగర ప్రజలకు డబల్ బెడ్ రూమ్ కట్టించే విధంగా పేద ప్రజలు ఇల్లు లేని వారికి ఉపయోగపడుతుందని అలాగే ఎఫ్టిఎల్లో బఫర్ జోన్ లో కట్టుకున్న వారి ఇండ్లను ప్రభుత్వం కూల్చిన వారికి సహాయంగా కనీసం వంద గజాలైన ఇండ్లు భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వ సహాయం ఇయ్యాలని నగర ప్రజలు ఆశిస్తున్నారు. ఇక నగరానికి మంచి నీటిని అందించిమూసీ నదిప్రక్షాళన విషయంలో మురికి రాజకీయాలు కుంటి నిద్రలు కాకుండామూసీ నది నీరు అందరూ మరోసారి తాగునీరు, సాగునీటిగా ఉప యోగించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనాఉంది.



- మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షుడు
95508 44433



## పేదల కోసం నిరంతర పోరాటం చేస్తాం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి**

**వెలుతురు. ఎల్. బి .నగర్, నవంబర్ 26:**
సిపిఐ పార్టీ అభివృద్ధి తోపాటు పేద ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలను చేపట్టాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి. కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కునంనేని సాంబశివ రావు సిపిఐ పార్టీ కార్య కర్తలకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా, ఎల్. బి.నగర్ నియోజక వర్గ సిపిఐ పార్టీ జనరల్ బాడీ సమావేశానికి హాజరై ప్రసంగించారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించిన ఆయన పోరాటాలే కమ్యూనిస్టుల లక్ష్యం. పేదల అభ్యున్నతి కోసమే నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాది రెడ్డి తోపాటు పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెన్నాయిగూడ గ్రామస్తులతో అధికారుల చర్చలు

**వెలుతురు, మహేశ్వరం, నవంబర్ 26:**
తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని జెన్నాయిగూడ గ్రామ రైతులతో మాజీఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కేఎల్ ఆర్,సహా ఆర్డీఒ, మండల తహసీల్దార్ ఇతర అధికారులు మంగళ వారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా దశాబ్దాలుగా నెలకొన్న గ్రామ భూ సమస్యలు తీర్చేందుకు గ్రామస్తులతో బహిరంగ చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా జెన్నాయిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని రెవిన్యూ భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక



చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా కేఎల్ ఆర్ రైతులకు వివరించారు. అనంతరం రైతులకు గల సమస్యలను అడిగి అధికారులు తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని త్వరలో రైతులకు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. భూమాత పోర్టల్ ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భూ సమస్యలను కల్గిన రైతులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 7, 8 తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి.

**- వ్యవసాయ కార్మిక సంఘం**

**అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కాంతయ్య, ఎన్. బాలమల్లేష్.**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 26:**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు డిసెంబర్ 7,8 తేదీలలో రంగారెడ్డి రెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.కాంతయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల మల్లెష్. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో కే కాంతయ్య, ఎన్. బాల మల్లేష్ ప్రసంగిస్తూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, బి కే యం యు జాతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పెరిమా స్వామి, ఎక్స్ ఎమ్మెల్యే, గుల్జార్ సింగ్ గోలియా హాజరవు తున్నారు. ఈ సమావేశాలకు 32 జిల్లాల నుండి కౌన్సిల్ సభ్యులు, ఆహ్వానితులు హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అంశంపై రాష్ట్రస్థాయి సెమినార్ను నిర్వహిస్తున్నాం. ఈ సెమి నార్లో మేధావులు ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. సమావేశాలకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డిసెంబర్ 7వ తేదీ ఉదయం 9 గంటలకు శంషాబాద్ చేరుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



## భారత రాజ్యాంగం గురించి అందరికీ అవగాహన ఉండాలి : జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 26:** భారత రాజ్యాంగ మౌళిక అంశాల పట్ల అందరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద లింగంగౌడ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యనంతరం



పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రపంచంలోని అభివృద్ధి చెందిన అనేక దేశాలలోని పరిపాలన అంశాలన్నింటినీ అధ్యయనం చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత ప్రజాస్వామ్య సామ్యవాద గణతంత్ర సార్వభౌమాధికార రాజ్యాంగమును రచించినట్లు చెప్పారు. రాజ్యాంగ పరిషత్ చే నవంబర్ 26న ఆమోదింపబడినందున బాబా సాహెబ్ అంబేద్కర్ 125 వ జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం 2015 నుండి నవంబర్ 26 ను భారత రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత పౌరుల హక్కుల కాపాడుటకు రాజ్యాంగంలో అనేక అంశాలు పొందుపరచబడ్డాయని , ప్రభుత్వం ద్వారా అందించబడే అనేక సౌకర్యాలను అందిపుచ్చుకొని దేశ సమగ్రతను కాపాడుతూ సమాజానికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా ఎదగాలని లింగంగౌడ్ ఆకాంక్షించారు.ఈ టి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు పేర్ల బాలు, అర్చన, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాద చేర నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**- డి హెచ్ పి ఎస్.**

**హిమాయత్ నగర్ వెలుతురు నవంబర్ 26:** దేశంలో నేడు బిజెపి ప్రభుత్వం వనేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని, దేశ ప్రజల సమైక్యతకు కావలసింది వన్ క్యాస్ట్ వన్ నేషన్ , భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగ రక్షణకు దళిత సమాజం నడుం బిగించాలని రాష్ట్ర అధ్యక్షులు కే యేసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వై వై జంక్షన్ హిమాయత్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కే యేసురత్నం, మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ పీఠిక ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక రాజ కీయ న్యాయం కల్పించే హామీని ఇచ్చింది. భావ ప్రకటన, మత స్వేచ్ఛ అందరికీ ఉంటుందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేసింది. అలాగే కుల, మత, భాషా, ప్రాంతీయపరమైన భిన్న త్వం గల దేశంలో ప్రజలు విద్వేషా నికి లోనుకాకుండా సోదర భావాన్ని పెంపొందించుకుని దేశ సమైక్యతను కాపాడుకోవాలని సూచించింది.
ఇప్పటికీ దేశంలో సామాజిక పరంగా కులపరమైన, లింగ పరమైన, వివక్షలు కొనసాగుతున్నాయి. ఆర్థిక న్యాయం జరగకపోగా అంతరాలు పెరుగుతున్నాయి.
రాజకీయ రంగంలో సామాన్యులకు స్థానం లేకుండా పోయింది. అది కుబేరుల ఆటగా మారింది.రాజ్యాంగంలో ప్రజలు పాటించాల్సిన విధులు వున్నా యి. రాజ్యాంగాన్ని, కుల, మత, లింగ వర్ణ భేదాలు లేకుండా అందరినీ గౌరవించాలని, దేశంలోని మిశ్రమ, వారసత్వాన్ని కాపాడుకోవాలని, శాస్త్రీయ దృక్పథాన్ని




పెంపొందించుకోవాలన్న పలు అంశాలను ప్రజల విధు లుగా పేర్కొంది. ఇవి స్వచ్ఛంద విధులు. వీటిని పాటించా లనే చైతన్యాన్ని ప్రజలకు కల్పించాలి.
ప్రజలందరికీ ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం కల్పించాలని, దేశ సంపద, సహజ వనరులు ఏ ఒకరిద్దరి వద్ద కేంద్రీకృతం కాకూడదని, వాటిని వికేంద్రీకరించాలని .అందుకు ప్రభుత్వాలు ఆదేశిక సూత్రాలను అనుసరించి పాలన సాగించాలి. ప్రకృతి వనరులు, సహజ సంపదలను ప్రజల పరం చేయాలి. పోగుపడ్డ సంపదను వివిధ పన్నుల ద్వారా ప్రజలకు పునఃపంపిణీ చేయాలి. ఇది జరగాలంటే ప్రస్తుత రాజకీయం మారాలి. హక్కుదారులం అన్న చైతన్యం ప్రజలకు కలిగితే రాజకీయం మారుతుంది. లబ్ధిదారులుగా మార్చబడ్డవారంతా తిరిగి హక్కు దారులవుతారు. ప్రజలు హక్కు దారులు అన్న చైతన్యాన్ని నింపే కార్యకలాపాలతో రాజ్యాంగ దినోత్సవాన్ని పౌరసంస్థలు అర్థవంతంగా నిర్వహించాలి.
అన్ని వారు అన్నారు. ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జేరుపోతుల కుమార్, రాష్ట్ర సమితి సభ్యులు చెట్టుకింద శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జే సురేందర్, సహాయ కార్యదర్శి పుల్లూరి ఆంజనేయులు, బుగ్గరాజు, కృష్ణ మూర్తి, కొమ్ము కొమరయ్య, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కందుకూరు బీఆర్ఎస్ నాయకులు

**వెలుతురు, రంగారెడ్డిజిల్లా. నవంబర్ 26:**
రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ఆకర్షితులై బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో కందుకూరు కు చెందిన బీఆర్ఎస్ నాయకులు చేరినట్లుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంఎల్ ఏ,కేఎల్ ఆర్ తెలిపారు. ఈ సందర్భంగా కేఎల్ ఆర్ మాట్లాడుతూ ఉద్యమకారులను గులాబీ నేతలు నట్టేట ముంచారు.
కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు పూర్తి న్యాయం చేస్తామని లక్ష్మారెడ్డి అన్నారు.
మంగళ వారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి పలువురు ఉద్యమకారులు హస్తం గూటికి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి కేఎల్ ఆర్ ఆహ్వానించారు. యావత్ తెలంగాణ సమాజాన్ని నమ్మించి మోసం చేసిన ఘనుడు మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, మేథావులను సైతం నట్టేట ముంచి గద్దెనెక్కి తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కారని లక్ష్మారెడ్డి విమర్శించారు.
మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తమకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఉద్యమకారులు పార్టీ లో చేరారని కేఎల్ ఆర్



తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణానాయక్, నర్సింహాచారి సహా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన రమేష్ చారి, గుడ్లపల్లి రాములు, పద్మ, అమృత, పి.నర్సింహా, బాషాగౌడ్, గడిగ రవి, జంగయ్య సహా పలువురు నాయకులు ఉన్నారు.





## మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కుష్టురోగ నిర్ధారణ కార్యక్రమంపై

# (LCDC) జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహణ

**వెలుతురు మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా నవంబర్ 26:**
రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు, కుష్టురోగ నిర్ధారణ కార్యక్రమం (Leprosy Case Detection Campaign - LCDC)ను పల్స్ పోలియో కార్యక్రమంతో అనుసంధానించి అమలు చేయడానికి, మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యాధికారి (DM&HO) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వర్క్షాప్ మంగళవారం రోజున సిద్దార్థ వేదిక, డీఎంహెచ్ఓ కార్యాలయం, ఐడీఓసీ, అంతాయపల్లి నిర్వహించారు.
ఈ వర్క్షాప్‌లో ఉద్దేశించి డా టి రఘునాథ్ స్వామి మాట్లాడుతూ LCDC కార్యక్రమాల ప్రణాళిక, సమన్వయం, అమలు, పర్యవేక్షణ, మరియు కుష్టురోగాన్ని ప్రారంభ దశలో గుర్తించడం, చికిత్స అందించడం ద్వారా వ్యాధిని నిర్మూలించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు ,జిల్లాలో కుష్టురోగ నిర్మూలనకు కృషిచేయడంలో ఈ వర్క్షాప్ ముఖ్యమైన పాత్ర పోషించడంతో పాటు, ఆరోగ్య సంరక్షణలో మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధికారులను జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో కుష్టురోగ నిర్ధారణ కార్యక్రమం (LCDC) ను 02-12-2024 నుండి 15-12-2024 (14 రోజులు) వరకు అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, అదే విధంగా, కేసులను త్వరగా గుర్తించాల్సిన అత్యవసరత ఉందని డా. టీ. రఘునాథ స్వామి తెలిపారు.
కేసుల గుర్తింపులో ఏదైనా ఆలస్యం కుష్టురోగం గ్రేడ్ 2 వికలాంగతకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల, ప్రారంభ దశలోనే కేసులను గుర్తించి, ఈ కార్యక్రమాన్ని ప్రచార మాదిరిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. డా. శోభా రాణి, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మల్కాజిగిరి డివిజన్, డా. శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీసెస్ కంట్రోల్, డా. సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, డా. గీతా ప్రసాద్, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, డా. మల్లేశ్వరి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, నాన్ కమ్యూనికేబల్ డిసీస్ , డా. పద్మావతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, తెలంగాణ దయాగ్నస్టిక్స్ మినీ హబ్స్, శ్రీ. సింహరాజు, జిల్లా పారా మెడికల్ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCs) మరియు అర్బన్ PHCs వైద్యాధికారులు, పీఎంవోలు, డీపీఎంవోలు, ఏపీఎంవోలు, అలాగే ఆర్బీఎస్కే వైద్యాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారతదేశానికి రక్షణ కవచం రాజ్యాంగం

**- తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ**

**తుర్కయంజాల్,వెలుతురు: నవంబర్ 26**
75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కయంజాల్ కూడలిలో బహుజన సమాజ్ పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు లపంగి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన నవంబర్ 26 భారత రాజ్యాంగం దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ముఖ్య అతిథిగా హాజరై అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం ఈ దేశాన్ని ఎన్నో విచ్ఛిన్న శక్తులు విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేసిన దేశం పటిష్టంగా ఉండడానికి కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని ,ఈ దేశ ప్రజలందరూ వారికి రుణపడి ఉండాలని అన్నారు.భారత రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం,



సమన్యాయం ఈ దేశ పౌరులందరికీ సమానంగా అందాలని భావించి,భారత రాజ్యాంగాన్ని తమ పార్టీ మేనిఫెస్ట్ గా ఎంచుకున్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు. భారత రాజ్యాంగం పటిష్టంగా ఉన్నంత కాలం భారతదేశం పటిష్టంగా ఉంటుందని భారత దేశ పౌరులందరూ భారత రాజ్యాంగాన్ని తమ ఆత్మగా భావించాలని, రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిటీ నాయకులు యడవల్లి శ్యామ్, జంతుక సైదులు, భూతం రమణ, మల్లెల రఘు, చెక్క రంజిత్ కుమార్, వాసుదేవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు ఏర్పాటు చేయాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, నవంబర్ 26, వెలుతురు

మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొను గోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు వెంటవెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సన్నరకంకు బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు. రైతు సదస్సులోపు రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు,

ఈ వీడియో కాన్ఫరెన్స్ ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గౌతమ్ అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# సామాజిక సమరసత ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవము

శంకర్‌పల్లి, వెలుతురు నవంబర్ 26

రాజ్యాంగ దినోత్సవం శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంకర్‌పల్లిలో చదివిన విద్యార్థులకు ఇటీవల జరిగిన కానిస్టేబుల్ పోటీ పరీక్షలలో కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయినారు. అరవింద్ మరియు వెంకటేష్ లు కానిస్టేబుల్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని నవంబర్ 30న తన ఉద్యోగంలో చేరబోతున్న వారికి సన్మానించడం జరిగింది.

వక్త దామోదర్ రెడ్డి సామాజిక సమరసత్ సహవిభాగ్ కన్వీనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అంటే దేశ పరిపాలనకు సంబంధించిన నియమాలు సూత్రాలు సమాహారం కాదు. స్వేచ్ఛ సమానత్వం సోదర భావాలు మూల స్తంభాలుగా దేశ ప్రజలు సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించే సమున్నత ఆశయం 75 యేళ్లు సామాజిక ఆర్థిక లింగ భేదాలకు అతీతంగా దేశ ప్రజలందరి జీవితాలని ప్రభావితం చేస్తూనే ఉంది ఇది మన రాజ్యాంగం. కూటిక లేనివారు కుబేరులు ఒకే వరుసలో నిల్చొని ఓటు వేస్తున్నారన్న ఇష్టం వచ్చిన మతాన్ని అనుసరిస్తున్నామన్న స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామన్న వివక్ష లేకుండా చదువుకోగలుగుతున్నామన్న అంటే మెరుగైన జీవనం మన జన్మ హక్కుగా మరిందన్నా ఇది మన రాజ్యాంగం పుణ్యమే.

ప్రపంచంలో ఎక్కడ లేనని భాషలు సాంప్రదాయాలు విభిన్న మతాలు వేల కులాలలో దేశంలో ఉన్నాయి. రాజ్యాంగం ఎంత గొప్పగా ఉన్నా దాని అమలు చేసే వ్యక్తి చెడ్డవాడైతే అది కూడా చెడ్డగా మారుతుంది ఆచరణ పెట్టేవారు మంచివారైతే అది మంచిగా ఉంటుంది స్వయంగా అంబేద్కర్ చెప్పారు.

దేశం ముఖ్యమా నమ్మిన మత విశ్వాసాలు సిద్ధాంతాల ముఖ్యమా అన్న విషయాన్ని భారతీయులు తేల్చుకోవాలి దాన్ని బట్టే దేశ భవిష్యత ఆధారపడి ఉంటుంది రాజకీయ పార్టీలు దేశం కంటే తమ సిద్ధాంతాలకు ప్రాధాన్యతమిస్తే మాత్రం మళ్లీ మనం స్వాతంత్ర్యాన్ని కోల్పోవడం ఖాయం అలా జరగనివ్వదు దేశం కోసం చివరి రక్తపు బొట్టు కూడా దారపోవడానికి సిద్ధంగా ఉండండి.

కార్యక్రమంలో బచ్చు రామమోహన్ నర్సింహులు అనిశెట్టి సురేష్ శ్రీపాల్ రెడ్డి శేఖర్ అరవింద్ శ్రీను సంగమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష మరియు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## రాజ్యాంగానికి అనుగుణంగా దేశ ప్రతిష్టను

# ప్రపంచ దేశాలకు చాటుతున్న నరేంద్ర మోడీ

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**అర్చనపల్లి సూర్యారావు**

కూకట్‌పల్లి, నవంబర్ 26 వెలుతురు:

భారత ప్రధాని నరేంద్ర మోడీ రాజ్యాంగం లోని విలువలను కాపాడుతూ రాజ్యాంగ ఫలాలను ఈ దేశంలోని ప్రతి పౌరునికి అందే విధంగా కృషి చేస్తూ, రాజ్యాంగానికి అనుగుణంగా ఈ దేశ ప్రతిష్టను కీర్తిని ప్రపంచ దేశాలకు చాటుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్చనపల్లి సూర్యారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లీ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన 75'వ రాజ్యాంగ సమర్పణ దివస్ వేడుకలు కూకట్ పల్లీ బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్య ప్రకాష్ రావు, హర్షణ పల్లి సూర్యరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్చనపల్లి భారత రాజ్యాంగ పీఠికను చదివి అందరిచే ప్రమాణం చేయించారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటు వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో నవంబర్ 26 అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజు అన్నారు. ఆధునిక, లౌకిక, ప్రజాస్వామ్య, భారతదేశ నిర్మాణంలో నేటి రోజుకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు అని



సామ్రాజ్యవాదుల పాలన అంతమై, అధికారం భారత పాలక వర్గాల చేతుల్లోకి వచ్చిందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ సభలో ముసాయిదాని ప్రవేశపెడుతూ "రాజ్యాంగం ఎంత ఉన్నతమైన దాన్ని అమలు చేసేవారు ఉన్నతులు కాకపోతే అది ఒక చెడ్డ రాజ్యాంగంగానే నిరూపించబడుతుంది" అని చేసిన హెచ్చరిక చేశారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ రాజ్యాంగం లోని విలువలలో కాపాడుతూ రాజ్యాంగ ఫలాలను ఈ దేశంలోని ప్రతి పౌరునికి అందే విధంగా కృషి చేస్తూ, రాజ్యాంగానికి అనుగుణంగా ఈ దేశ ప్రతిష్టను కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటుతుంటే కొందరు మాత్రం వారి వారి పబ్బం గడుపుకోవడానికి నరేంద్ర మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని ఎంత ప్రచారం చేసిన ప్రజలు వారిని నమ్మలేదని బీజేపీ నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికే స్ఫూర్తి

**- బోసుపల్లి ప్రతాప్**

**బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యులు**

తూర్కయంజాల్, వెలుతురు నవంబర్ 26:

భారత రాజ్యాంగం పార్లమెంట్‌లో సమర్పించిన రోజును పురస్క రించుకొని యంజాల్ మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యంజాల్ కూడలిలో ఉన్న డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పులామాలలు వేసిఘనంగా నివాళులార్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సారద్యంలోని నరేంద్రమోది గారి



ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఏడు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజా సామ్యామైన భారత రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప మహానుభావుడు డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆయన ఆశయ సాధన కోసం మనం నిరంతరం కృషి చెయ్యాలని ఇదే మనం అంబెడ్కర్ గారికీచ్చే గొప్ప నివాళి అని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సిమోర్చా నాయకులు బచ్చిగళ్ళ రమేష్, కొంద్రు పురుషోత్తం, రాష్ట్ర బిజెపి నాయకులు పలుస శ్రవణ్ కుమార్ గౌడ్ నోముల కార్తిక్ గౌడ్ ఎస్టీ మోర్చారాష్ట్ర నాయకులు ధరావత్ శ్రీనివాస్ నాయక్ సీనియర్ నాయకులు బొడ్డు సుక్కయ్య నైలారం బాబు నాయిని సంజీవ రెడ్డి మాధు శ్రీకాంత్ రెడ్డి కంచనాని దాస్ దారా వెంకటేష్ మరియన్న బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో

# కార్తీక మాస అభిషేక మహోత్సవం

వెలుతురు,తుర్క యాంజల్. నవంబర్ 26:



శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం యాంజాల లో కార్తీక మాసం నాలుగవ మంగళవారం సందర్భంగా మంగళ వారం పంచామృతాలతో అభిషేకం కార్య క్రమాన్ని నిర్వహించారు.కార్తీకమాసం మొదటి మంగళవారం పండ్లతో అలంకరణ రెండవ మంగళవారం కూరగాయలతో అలంకరణ మూడవ వారం పూలతో అలంకరణ ఆఖరి మంగళవారం రోజు కావడంతో వస్త్రాలంకరణతో అలంకరణ చేసిన భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అభిషేకం కార్య క్రమంలో పాల్గొని వస్త్రాలంకరణ చేసిన తర్వాత స్వామివారికి నైవేద్యం .అర్చన హారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

**చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించాలి**

చేవెళ్ళ, వెలుతురు నవంబర్ 26

చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు సంబంధించి ఎలాంటి సదుపాయాలు అందుబాటులో లేవు ఈ విషయం వివిధ పత్రికలలో వచ్చిన నేపథ్యంలో సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. అనంతరం సూపరిండెంట్ తో మాట్లాడడం జరిగింది చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సాయంత్రం ఏడు గంటల తర్వాత ఒక్క డాక్టర్ కూడ అందుబాటులో లేరు పేరుకే ఏరియా ఆసుపత్రి కానీ రాత్రి సమయంలో ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో



లేకపోవడం సరైనది కాదు పేదలు ,గర్భిణీ స్త్రీలు అనేకమంది గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు వైద్యం కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి వస్తూ ఉంటారు కానీ ఇక్కడ డాక్టర్లు అందుబాటులో లేరు అలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది అలాగే జిల్లా వైద్యాధికారి, జిల్లా కలెక్టర్ చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి పై పర్యవేక్షణ ఉంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు డాక్టర్లు సరైన విధులు నిర్వహించని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏరియా ఆసుపత్రికి ఉన్నటువంటి సదుపాయాలన్నీ చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యులు ఎర్రవల్లి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షులు సమీర్ కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్‌లో భక్తి శ్రద్ధలతో దీపోత్సవం..

కూకట్‌పల్లి, నవంబర్ 26 వెలుతురు: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ బస్తీలో సోమవారం రాత్రి స్థానిక సీనియర్ నేత అనంతరాములు ఆధ్వర్యంలో (కోటి) దీపోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ



కార్తీక మాసంలో భక్తి శ్రద్ధలతో వెలిగించే దీపాల కాంతుల్లో భగవంతుడు ఎంతగానో పరవశిస్తాడన్నారు. కార్యక్రమంలో భగవంత రెడ్డి ,నరసింహులు ముదిరాజ్, ఆడెపు ప్రభాకర్, తాటి కిరణ్ కుమార్, మొగుళ్ల కనకా రెడ్డి, లక్ష్మణ్, శంకర్ రెడ్డి, రాజయ్య ,పెంటన్న ,సత్యనారాయణ, రాఘవేంద్ర, వి యాదవ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ రాజ్యాంగం ఎంతో పవిత్రమైంది

**- ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నిబంధనలు తప్పకుండా పాటించాలి,**

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

వెలుతురు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా నవంబర్ 26:

భారతదేశ రాజ్యాంగం ఎంతో పవిత్రమైందని రాజ్యాంగంలోని నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని రాజ్యాంగాన్ని గౌరవించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా





అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి కారణంగానే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు. అలాగే వ్యక్తిగత, ప్రజా జీవితాల్లో రాజ్యాంగంలోని అంశాలను విధిగా పాటించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడు జీవించడానికి సమాన హక్కులు కల్పించిందని రాజ్యాంగ సూత్రాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం భారత రాజ్యాంగం పట్ల విధేయతతో నడుచుకొంటామని, రాజ్యాంగాన్ని గౌరవిస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓరామ్మెహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కెపిహెచ్బి కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం...

**కూకట్‌పల్లి, నవంబర్ 26 వెలుతురు:** కే పి హెచ్ బి డివిజన్ పరిధిలోని కెపిహెచ్బి కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, కే పి హెచ్ బి 3వ, ఫేజ్ సాయి వినయ్ మిల్క్ బూత్ వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం జరిగింది. కాలనీవాసులు, 100/-రూ రుసుము చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అందిస్తుంద నీ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, కిషోర్ కేతినేని, జాస్తి రమాదేవి, శివసత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, తెలుగు యువత నాయకులు కాకర్ల గోపికృష్ణ, కొల్లూరి శ్రీదేవి, మదన్మోహన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పేట బిజెపి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 26 :**
మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్... భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. మంగళ వారం పేట బిజెపి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం స్వేచ్ఛ మానవత్వం అందిస్తూ రూపొందించబడ్డ మన భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయ్యాయని వివరించారు.. దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారన్నారు.

భారతదేశంలో రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి అన్నారు.. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ వాటి ఫలాలను ఆస్వాదిస్తూ బాధ్యతగల పౌరులుగా మెలగాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండల శ్రావణ్ కుమార్.. నాయకులు బుగుడాల కృష్ణ.. శ్రీశైలం.. రాజు.. సురేష్.. రమేష్..శివ.. సాయిలు.. తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ప్రజలు హక్కుదారులని నిరూపించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయే..

**- ఎస్సీ సెల్ కన్వీనర్ బి రాచయ్య**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 26:**




75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ బ్యాగారి రాచయ్య ఆధ్వర్యంలో కోహిర్ మండలంలోని గొట్టిగర్ పల్లి గ్రామంలో సోమవారం నాడు రాజ్యాంగ దినాన్ని ఘనంగా నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబెడ్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ కన్వీనర్ బ్యాగారి రాచయ్య మాట్లాడుతూ 1950 నుండి 2024 వరకు 75 సంవత్సరాల రాజ్యాంగ ఫలాలు గురించి వివరిస్తూ రాజ్యాంగంలో ఉన్న హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలు 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నిరుపేదలకు చేరడం లేదని, ప్రజాస్వామ్యంలో ప్రజలు హక్కుదారులని నిరూపించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయే అని, కాంగ్రెస్ పార్టీ బడుగుల, బలహీన వర్గాలు, మైనారిటీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అగ్రవర్ణల వారికి ధీటుగా ఉండేటట్టు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిష్టప్ప, మాజీ ఎంపిటిసి అశోక్, వార్డు మెంబర్ జి రాములు, సీనియర్ నాయకులు బొగ్గుల నర్సింలు, కోహిర్ భీం ఆర్మీ మండల అధ్యక్షుడు జైపాల్, ఎండి చాంద్ పాష, జానీ మియా, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు ఎమ్ రాజు నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## బాదాలో భారీగా పోలీసుల మోహరింపు

**ఆసిఫాబాద్, నవంబర్ 26 (వెలుతురు):** ఫుడ్ పాయిజన్‌తో మరణించిన వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ స్వగ్రామం బాదాలో పోలీసులు భారీగా మోహరించారు. శైలజ మృతదేహం ఆసిఫాబాద్ జిల్లా బాదా గ్రామానికి చేరుకున్నది. దీంతో ఆమె బంధువుల, గ్రామస్తులు అంబులెన్స్‌ను చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆమె డెడ్‌బాడీని అందులోని నుంచి దించకుండా అడ్డుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారందరిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అడుగడుగునా మోహరించారు. గ్రామంలోకి ఇతరులు ఎవరూ రాకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు. సరైన ధృవపత్రాలు చూపిన తర్వాతే గ్రామానికి అనుమతిస్తున్నారు.

మీడియాపై ఆంక్షలు విధించారు. కాగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మిని కూడా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తనను ఎందుకు వెళ్లనీయడం లేదని ప్రశ్నించారు. బాదాకు వెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలోకి చొరబడిన పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్టు చేశారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ...

**అయ్యప్ప నామస్మరణంతో మారుమోగిన వెంకట పాపయ్య నగర్...**

**ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...**

**కూకట్‌పల్లి, నవంబర్ 26 వెలుతురు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకట పాపాయి నగర్‌లో చింతల అక్షిత్ మణికంఠ గురుస్వామి, రాంబాబు, నాగ తేజ, రామతేజ, నాగరాజు, నర్సింగరావు స్వాముల ఆధ్వర్యంలో 18వ పడి మెట్టు అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. స్వాముల శరణుఘోషల మధ్య భజనలు కీర్తనలు పడుతూ పడి పూజ చేశారు. శ్రీ అయ్యప్ప పడిపూజ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, పారిశ్రామికవేత్త దామోదర్ రావు, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు, ఆల్విన్ కాలనీ యువ నాయకుడు దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప చల్లని చూపు తప్పక ఉంటుందని అన్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు



తెలిపారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం కేశవ పంతులు, భజన గంగపుత్ర నర్సింగ్ రావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు, వడ్డేపల్లి రంగారావు, రామకృష్ణ గౌడ్ , జర్నలిస్టులో పరమేష్, నాగరాజ్ యాదవ్, స్థానికులు నాగేశ్వరరావు, శ్రీనివాసులు, అల్లు భగవాన్, ప్రభాకర్, గోపి చారి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు సరైన సమయంలో ప్రజలకు చేరేలా చూడాలి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**

**కూకట్ పల్లి నవంబర్ 26 వెలుతురు:**
రాజకీయాల మధ్య ప్రజలను లాగొద్దని ప్రజలకు అందించే సంక్షేమ పథకాల సరైన సమయంలో చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

కూకట్ పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి , బాలానగర్ ఎమ్మార్వో కార్యాలయంలో 534 లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ సోమవారం అధికారులపై ఆగ్రహం వ్యక్తం



చేసినందుకు మంగళవారం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారన్నారు. చెక్కులు ఇవ్వకుండా నెల రోజులుగా అధికారులు మంత్రి రాక కోసం నిలిపివేసిన కొంతమంది గ్రూపులలో చెక్కులు వచ్చి వారం రోజులు అవుతుందని వాట్సప్ గ్రూపులలో తప్పుడు ప్రచారం చేయడం సరైనది పద్ధతి కాదని రాజకీయాల మధ్యన ప్రజలను లాగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని అదేవిధంగా రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్షేమ పథకాలు అందజేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్, శిరీష బాబురావు, సబిహా గౌసుద్దీన్, జూపల్లి సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, సతీష్ గౌడ్, నరసింహ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాబురావు తూము శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

- సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయాలకు తావులేదు..
- ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యం
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి

**కూకట్‌పల్లి నవంబర్ 26 వెలుతురు:** ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో మూడు కోట్ల 54 లక్షల షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ప్రజలు ఆశతో ఉంటారని ప్రజల ఆశలను వమ్ము



చేయకుండా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎలాంటి పక్షపాత ధోరణి ఉండదని అలా ఎవరైనా భావిస్తే వారి భ్రమే అవుతుందన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్తులో సైతం ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సతీష్ గౌడ్, మహమ్మద్, మేకల రమేష్, మధు గౌడ్, లక్ష్మినారాయణ, మస్తాన్ రెడ్డి, కనకయ్య ముదిరాజ్,అక్బర్, శివ చౌదరి, నలిని కాంత్,భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

**కూకట్‌పల్లి, నవంబర్ 26 వెలుతురు:**
ఈనెల 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 29 న జరిగే దీక్ష దివస్ సన్నాహక సమావేశానికి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ తెలంగాణ భవన్ లో జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రిలు మహమూద్ అలీ, పటోళ్ల సబిత ఇంద్ర రెడ్డి తోపాటు మాజీ కార్పొరేటర్ సాయిబాబా, రవి యాదవ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా




రంగారావు మాట్లాడుతూ నవంబర్ 29న తెలంగాణ గురించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా డిసెంబర్ 9 వరకు దీక్ష చేపట్టి తెలంగాణ సాధించిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాడు టిడిపి పార్టీలో ఉండి తెలంగాణ కెసిఆర్ వల్లనే వచ్చిందని సోనియా గాంధీ బలి దేవత అని అన్నారు.

అనుకోకుండా నేడు ముఖ్యమంత్రి అవగానే మతిస్థిమితం కోల్పోయినట్టు సోనియా గాంధీ దేవత అని తెలంగాణ ఇచ్చిందని కేసీఆర్ వల్ల కాదని అనడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ దీక్ష దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసే విధంగా చేసి ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగి కెసిఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని గుర్తొచ్చే విధంగా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి, రామకృష్ణ, అల్వాల్ గిరిబాబు, మనీష్, పర్వతాల సతీష్ కుమార్, రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ అంశాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన

**సరైన వయస్సు వచ్చేవరకు వాహనాలు నడపకూడదు...**

**వాహనాలు నడిపి ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన శిక్ష తప్పదు...**

**లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులు కూడా శిక్షార్హులే**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం "లా దినోత్సవాన్ని" పునస్కరించుకొని స్థానిక విద్యాభారతి ఉన్నత పాఠశాలలో సదస్సును ప్యానెల్ అడ్వకేట్ సోమశేఖర్, రుద్రయ్య స్వామి, న్యాయవాది రాఘవేంద్ర నాయక్ నిర్వహించి విద్యార్థులకు రాజ్యాంగ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు లా డే విశిష్టతపై, భారత రాజ్యాంగంపై, చట్ట విధానాలపై విద్యార్థులకు తెలియజేసారు. ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలపై అవగాహన కల్పించారు. సరైన వయసు వచ్చేవరకు వాహనాలు నడపకూడదని, ఒకవేళ పై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు




నడిపి ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులు కూడా శిక్షార్హులేనని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు, విద్యార్థులకు, న్యాయాన్ని అందుకోలేని నిరుపేదలకు న్యాయాన్ని అందించాలనే సదుద్దేశంతో లీగల్ సర్వీసెస్ సంస్థలు ఏర్పడ్డాయని, ఆ సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





### ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో
# భారత రాజ్యాంగ దినోత్సవం

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ధర్మ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవాని పూరష్కరించుకొని పట్టణములోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మ్యాతరి మహేందర్ మహారాజ్ మాట్లాడుతూ 2000 సంవత్సరాల అంధకారం తర్వాత, ఈ దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలలు నిర్విరామంగా కృషి చేసి భారత రాజ్యాంగాన్ని రచించి ఆ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ లో 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదింపజేసిన సందర్భం, భారత ప్రజల జీవితాల్లో చెరగని ముద్రను వేసిందని భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశ ప్రజల మౌలిక జీవితాల్లో మార్పు కలిగి ప్రజలు మానవ మర్యాదల్ని, గౌరవాన్ని పొందుతూ జీవిస్తున్న ఈ సందర్భంలో భారత రాజ్యాంగం వల్ల లబ్ధి పొందిన ఈ దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి భారత రాజ్యాంగ రక్షణ ఆర్మీగా పనిచేయాలని రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే ప్రజాస్వామ్యానికి మనుగడ, ప్రజల జీవితానికి వికాసం కలుగుతుందని అన్నారు.

### మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో ఆహార పదార్థాలను
# తనిఖీ చేసిన మండల అధికారి భిక్షపతి

**కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనలు, అల్పాహారం అందించాలి...**

**నాసిరకమైన వంట సరుకులతో వంటలు చేసిన యెడల కఠిన చర్యలు తప్పవు...**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 26:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని బుచ్చినెల్లి గ్రామంలో గల తెలంగాణ రాష్ట్ర మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో జహీరాబాద్ మండల ప్రత్యేక అధికారి భిక్షపతి స్థానిక మండల ఎంపీడీఓ మహేందర్





రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. వంటశాలలో వెళ్లి కూరగాయలు, మిర్చి పౌడర్, పసుపు, అలుగడ్డలు, అల్లం బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం చేసిన వంటలను విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయ సంచాల కులు భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనలు, అల్పాహారం అందించాలని, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా నాసిరకమైన వంట సరుకులతో వంటలు చేసిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల అభివృద్ధి అధికారి మహేందర్ రెడ్డి, రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకున్న వెంకటాపూర్ పాఠశాల విద్యార్థులు

**అంబేద్కర్ చరిత్ర బోధించిన ఉపాధ్యాయులు**

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 26 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 26వ తేదీన నవంబర్ న అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగ నిర్మాత చరిత్ర గురించి బోధన వినిపించారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా పేదలకు



బలహీన వర్గాలకు మైనార్టీలకు బీసీలకు ఆర్థికంగా వెనుకబడిన జాతులందరికీ న్యాయం జరిగే విధంగా భారత రాజ్యాంగంలో అంబేద్కర్ రాసిన చరిత్రను ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులకు వినిపించడంతో విద్యార్థిని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు భారత రాజ్యాంగం రచించిన బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి అప్పుడప్పుడు పిల్లలకు నేర్పించాలని మరోసారి ఉపాధ్యాయులకు వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్కొండ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్వరలో నాలుగు రాష్ట్రాల్లో రాజ్యసభ ఉప ఎన్నికలు

**న్యూఢిల్లీ, నవంబర్ 26 (వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.





# గురుకులాలలో ఆకస్మిక తనిఖీలు

**ఆహారం, పరిశుభ్రతపై ఆరా - నాలుగు రోజులపాటు తిరగనున్న ప్రత్యేక బృందాలు - కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం, వెలుతురు న్యూస్ నవంబర్ 26:**
జిల్లా వ్యాప్త తనిఖీలలో భాగంగా మండల కేంద్రమైన కొల్చారం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిని, కూరగాయల స్టోరేజ్ గదిని, మరుగుదొడ్లను పరిశీలించారు. స్టోరేజ్ గదిలో కుళ్ళిన కూరగాయలు ఉండటం చూసి మండిపడ్డారు. మరుగుదొడ్ల పరిశుభ్రత నిర్వహణ సక్రమంగా లేదన్నారు. పాఠశాల ప్రాంగణంతో పాటు పాఠశాలల ోని ప్రతి గదిని, స్టోర్ రూమ్, మరుగుదొడ్లను ప్రతిరోజు శు భ్రపరచాలని, శుభ్రత లోపిస్తే చర్యలు తప్పవని ప్రిన్సిపాల్ ను హెచ్చరించారు. శుభ్రమైన కూరగాయలతో వంటలు చేయాల న్నారు. అనంతరం తొమ్మిదవ తరగతిని సందర్శించి విద్యార్థులను రసాయన శాస్త్రంలో పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థినిలు సమాధానాలు చెప్పలేక మౌనం దాల్చడంతో కలెక్టర్ వసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో ప్రత్యేక అధికారులతో కూడిన బృందాలతో ప్రభుత్వ పరిధిలోని అన్ని సంక్షేమ గురుకులాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీలలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. గిరిజన, సాంఘిక, అల్పసంఖ్యాక సంక్షేమ





గురుకులాలు, కస్తూర్బా గాంధీ, ఆశ్రమ, ఏకలవ్య పాఠశాలలు అన్నీ కలిపి జిల్లావ్యాప్తంగా 105 వరకు ఉన్నాయన్నారు. మంగళవారం మొదలు మరో నాలుగు రోజులలో ప్రతి సంక్షేమ పాఠశాలలలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. తనిఖీలలో భాగంగా ప్రాథమికంగా స్టోరేజ్ గదుల పరిశుభ్రత, బియ్యం ,కూరగా యలు, వంట సామాగ్రి నాణ్యత, వంట పని వారు, సర్వింగ్ విధానం, పాఠశాలల ప్రాంగణంలో పరిశుభ్రత నాణ్యత వంటి అంశాలపై దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక పాలన అధికారి, డీఈవో రాధా కిషన్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, ఎంఈఓ సత్యనారాయణ, మండల వైద్యాధికారి రమేష్, కస్తూర్బా గాంధీ ప్రత్యేక అధికారి ధరణి, పంచాయతీ సెక్రెటరీ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





### జయ విజ్ఞానభారతి సొసైటీ ఆధ్వర్యంలో
# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**పాల్గొన్న ప్రముఖ కవి, రచయిత డా.పెద్దగొల్ల నారాయణ**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తపస్య జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం జయ విజ్ఞాన భారతి సొసైటీ ఆధ్వర్యంలో రోడ్ సైకాలజీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ కవి డా.పెద్దగొల్ల నారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు రాసిన "రోడ్డు భద్రత – అందులో మన బాధ్యత" అనే పుస్తకం నుండి తపస్య జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం నిత్య జీవితంలో చాలా గంటల సమయం రోడ్డు ప్రయాణాల్లో గడుపుతుంటామని, అందులో యువకులు, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో రోడ్డు ప్రయాణాలు చేస్తారని తెలిపారు.
సరైన రోడ్డు భద్రత పాటించకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందని అన్నారు.

ముఖ్యంగా అతి వేగం, రోడ్డు క్రాసింగ్, యూ టర్న్ , ఓవర్ టేక్, రోడ్ల పైన గుంతలు ఉంటే ఎలా ప్రయాణం చెయ్యాలి అదేవిదంగా వాహన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పర్సనల్ ఆక్సిడెంట్ విషయాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత మైన జీవనం గడుపాలని, తెలియజేసారు. అనంతరం తపస్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యా ర్థులు అన్ని రంగాలలో ఎదగాలని గొప్ప, గొప్ప ఉద్యోగులుగా స్థిరపడాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సోషల్ ప్రోగ్రాంలలో కూడా పాల్గొని అన్ని రంగాల్లో విషయ పరిజ్ఞానం సంపాదించాలి అని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసాకులు శుభాష్, రాజమౌళి, రాజు అనిల్, అలీ, నవీన్, జయ విజ్ఞాన భారతి జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు ఫహీం, కార్యదర్శి నితిన్, సభ్యులు రాథోడ్, మిథున్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





### లేబర్ కోడ్స్ అమలు చేస్తే
# కార్మికుల సత్తా చూపిస్తాం...

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 26:**
కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులు హరిస్తూ కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తుందని దీనిలో భాగంగా కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. వీటిని 2025 ఏప్రిల్ నుండి అమలు చేస్తామని అంటుందని అమలు చేస్తే కార్మికుల శక్తి ఐక్యత తో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. కార్మికుల సత్తా ఏంటో మోడీకి గుణపాఠం చెప్తామని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ధరలు పెంచడం తప్ప కార్మికులకు వేతనాలు పెంచరని ప్రశ్నించారు. ఆదాని ఆస్తుల పెంచడం తప్ప ప్రజల కోసం, కార్మికుల కోసం ఏ రోజు ఆలోచించలేదని

- కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి
- కనీస వేతనం 26000 ఇవ్వాలి
- రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలి
- ఉపాధి హామీని 200 రోజులకు పెంచి రోజుకు 600 వేతనం ఇవ్వాలి
- ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన

విమర్శించారు. పోరాడుతున్న కార్మికుల పైన ప్రజల పైన రైతుల పైన ఉక్కు పాదం మోపిన ప్రభుత్వం ఆదాని తప్పు చేస్తే ఎందుకు అరెస్టు చేయడం లేదని అన్నారు. రైతాంగానికి వ్యతిరేకంగా 3 నల్ల చట్టాలను తెస్తే రైతుల పోరాటంతో రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు మళ్ళీ అమలు కోసం ప్రయత్నిస్తున్నారని మరో రైతాంగ పోరాటం తప్పదని హెచ్చరించారు. యు పి ఏ ప్రభుత్వం ఉన్నప్పుడు వామపక్షాల సహకారంతో ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చి పేదల కడుపు నింపడానికి ప్రయత్నిస్తే ఈ బీజేపీ ప్రభుత్వం ఉపాధిని తగ్గించి పేదల పొట్ట కొడుతుందని అన్నారు. 200 రోజుల పని దినం కల్పించి రోజు 600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కనీస వేతనం 26 వేలు ఇవ్వాలనీ, రైతులకు గిట్టుబాటు ఇవ్వలని, ధరలు తగ్గించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వివిధ పరిశ్రమల, రంగాల ప్రధాన కార్యదర్శులు, నాయకులు రాజిరెడ్డి, గణేష్, వంశి, నరేష్, మోహన్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



## ధైర్య పురి తండా గ్రామ పంచాయతీ
# భవన నిర్మాణానికి శంకుస్థాపన

### - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్‌లు

**వెలుతురు, నల్గొండ ప్రతినిధి, నవంబర్ 26:**
రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలం, వింజమూరు (ధైర్యపురి తండా) లో దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ నేనవత్ ఆహ్వానం మేరకు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మునుగోడు నియోజకవర్గం ఎంఎల్ ఏ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజా పాలన లో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మారు మూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## సంవిధాన్ దివాస్ నిర్వహించిన అంబేద్కర్ సంఘం

**సంస్థాన్ నారాయణపురం మండలం, వెలుతురు నవంబర్ 26:**
26 నవంబర్ 2015 నాటికీ డా బి.ఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు ప్రజలలోకి విస్తృతంగా వెళ్లాలి,అదేవిధంగా రాజ్యాంగా కు ఉన్న లక్ష్యాలను దేశ ప్రజలకు చేరాలని అని భారత ప్రధాని మోదీ 2015 అక్టోబర్ లో అంబేద్కర్ జ్ఞాపికకు పునాది వేస్తూ నవంబర్ 26 రాజ్యాంగా దినోత్సవం ( సంవిధాన్ దివాస్) ప్రకటన చేశారు. దానికి అనుగుణంగా నవంబర్ 19 గేజిట్ విడుదల



చేశారు.ఆ రోజు నుండి దేశ వ్యాప్తంగా నవంబర్ 26 ను సంవిధాన్ దివాస్ (రాజ్యాంగా దినోత్సవం) గా జరుపుకుంటున్నారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డా బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసే భారత రాజ్యాంగా దినోత్సవాన్ని ఘూంగా నిర్వహించారు.అంబేద్కర్ అహర్నిశలు కష్టపడి గొప్ప విద్యావేత్తగా రాజ్యాంగా రచనలో కీలక భూమిక పోషించాడని సంఘం నాయకులు గుర్తు చేసుకొని నివాళిలు అర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మహే శ్వరం స్వామి,బల్లెం రామస్వామి,మందుగుల బాలకృష్ణ,మండుగుల దానయ్య, మందు గుల శ్రీను,కట్ట నర్సింగ్ రావ్,సరిపల్లి శంకరయ్య, కొత్తగూడెం రాములు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**గోదావరిఖని, నవంబర్. 26, (వెలుతురు):**
భారతరాజ్యాంగ75వ దినోత్సవంసందర్భంగా ఎమ్మెల్యేరాజ్,ఠాకూర్, ఆదేశాలమేరకు మంగళవారం,స్థానిక మున్సిపల్, కార్యాలయంవద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎన్ ఎస్ యు ఐ, నియోజకవర్గ అధ్యక్షులు దాసరి విజయ్ కుమార్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ అధ్యక్షులుబొంతల రాజేష్,తిప్పారపు



శ్రీనివాస్,దీటి బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు, అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరు బాధ్యతగలపౌరులుగా మెలగాలని,75ఏళ్లుగా ప్రతిపౌరుడిహక్కులను కాపాడుతూ, బాధ్యతలను గుర్తు చేస్తూ న్యాయాన్ని నిలబెడుతూధర్మాన్ని పరిరక్షిస్తూ ఆకాశమంత ఎత్తున రెపరెపలాడుతున్న మనందరి ఆత్మగౌరవ పతాక భారత రాజ్యాంగదినోత్సవ శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లిపాకసుజాత, గట్లరమేష్, కొప్పుల శంకర్,ధరణి సింహాచలం దూళికట్ట సతీష్, దొంతశ్రీనివాస్, కొమ్ము వేణు, బుచ్చిరెడ్డి, సన్నీబాయ్ ,గుడి కందులరవి, నంది వెంకటేష్, అంజయ్య, కొమురయ్య, అనిల్, రత్నంమనీగౌతమ్, ఎస్సీఎస్టీసంఘ నాయకులుబొంకురి మధు,మైసరాజేష్, కొంకటి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో డ్రగ్స్ కలకలం

**యాదగిరిగుట్ట, నవంబర్26(వెలుతురు):**
డ్రగ్స్ మహమ్మారి ఇప్పుడు యాదగిరిగుట్టను కూడా తాకింది. ఎవ్వరూ ఊహించని విధంగా యాదగిరిగుట్ట మండలం రామాజీపేట యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో భారీగా డ్రగ్స్ తయారు చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పోలీసుల అదుపులో ఆరుగురు నిందితుల ఉన్నట్లు సమాచారం.యాదగిరిగుట్ట నుండి హైదరా బాద్ తరలిస్తుండగా భువనగిరి మండలం గూడూరు టోల్ గేట్ వద్ద పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ ముఠా సభ్యులు.

గతకొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా ఎపిడ్రిన్ అనే డ్రగ్ తయారీ చేస్తున్నట్లు సమాచారం.యాదగిరిగుట్ట కేంద్రంగా తయారు చేస్తున్న ఈ డ్రగ్ నీ హైదరాబాద్, ముంబై తరలిస్తున్నట్లు తెలుస్తోంది. నిన్నటి నుండి యాదాద్రి భువనగిరి డిసిపి ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేసిన అధికారులు

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 26:**
ఆర్జీ.1ఏరియా రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం, జియంకార్యాలయంనందుఅధికారులు ప్రతిజ్ఞచేశారు,ఆర్జీ.1 ఎన్విరాన్మెంట్, డిజియం, అంజేనేయ ప్రసాద్, ముఖ్య అతిథిగా హజరై రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించడంజరిగినది.ఈసందర్భాన్ని పురస్కరించుకొని అంజేనేయప్రసాద్, మాట్లాడుతూభారత రాజ్యాంగానికిఎంతో విశిష్టతఉంది.అని పరిపాలనఅంశాలే కాకుండాస్వేచ్ఛ, సమానత్వం, హక్కులు..సామాజిక, ఆర్థిక బేధాలు,వివక్ష లేకుండాప్రజలను దేశంగాకలిపి ఉంచడంలో రాజ్యాంగానిది ఎంతోకీలకపాత్ర.గా ఉన్నాయనిభారత రాజ్యాంగదినోత్సవాన్ని,ప్రతిఏడాది నవంబర్26న నిర్వహిస్తారు.ఇందుకు కారణం.. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఈరోజుఉన్నప్రాధాన్యతఅటువంటిది. 1949నవంబర్26వ తేదీనభారత రాజ్యాంగసభభారత రాజ్యాంగాన్ని ఆమో దించింది.1950 జనవరి26నభారత రాజ్యంగంఅమలులోకి రాగా.ఆరోజును గణతంత్రదినోత్సవంగాజరుపుకుంటున్న సంగతి తెలిసిందే. అయితేఅంతకన్న రెండునెలలముందుగానే భారతరాజ్యంగ సభ..రాజ్యాంగానికి ఆమోదంతెలిపిందని ..భారతరాజ్యాంగం అనగానేప్రతిఒక్కరికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్,గుర్తుకు వస్తారుఅనివారు ఎన్నోదేశాల సంస్కృతి భిన్నసాంప్రదాయలను క్రోడీకరించిరాజ్యంగాన్ని వ్రాసారు.అని తెలిపారు.ఈ సందర్భంగా అందరి చేతఈ విధంగా ప్రతిజ్ఞ



చేయించారు. భారతప్రజలమైన మేముభారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద,లౌకిక,ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపొం దించుకుని భారత పౌరులందరికి సాంఘిక,ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచనలోనూ, భావప్రకటనలోనూ, మతవిశ్వాసం లోనూ, ఆరాధనలోనూ, స్వేచ్ఛనుజీవిత అవకాశాలలో, సామాజిక విషయాలలోనూ సమానత్వాన్ని,వ్యక్తి గౌరవాన్ని,జాతీయ ఐక్యతను,సమగ్రతను పెంపొందించుకొనే విధంగాసౌభ్రాతృత్వాన్ని,కల్పించి ఈరాజ్యాంగ పరిషత్తులో చర్చించి, తీర్మానించి పరిగ్రహించిచట్ట రూపంలోమాకుమేము 26నవంబరు1949. నాడుసమర్పించుకుంటున్నాము.ప్రతిజ్ఞ చేసారు.

ఈ కార్యక్రమంలో ఎజియం,ఐ.ఇ.డి ఆంజనే యులు, ఏఐటియుసి,జియం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, సి.ఎం.ఓ.ఐ.ఎప్రతినిధి క్రాంతి,పర్సనల్, మేనేజర్,రవీందర్ రెడ్డి,డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్, సారంగపాణి, శ్రావణ్,కుమార్, హన్మంతరావు, అధికారులు కుమార స్వామి, ప్రభాకర్, బీమ్లా, రాజేష్, కర్ణ, వీరారెడ్డి,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటించండి.

### ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు,ఈ నరేష్,
### ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు,మెరుగు చంద్రయ్య

**గోదావరిఖని, నవంబర్ 26, (వెలుతురు):**
కేంద్ర బిజెపి ప్రభుత్వం,రైతు వ్యతిరేక మూడునల్ల చట్టాలు,కార్మిక వ్యతిరేకనాలుగు లేబర్ కోడ్,లురద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు, మంగళవారం, గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో నిరసన ఆందోలన కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులుఇనరేష్, అఖిలభారత రైతు-కూలీసంఘం, జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్యలు మాట్లాడుతూ.. సంయుక్త కిసాన్ మోర్చా,ఎస్ కె ఎం, కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా, జిల్లా




కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని, కేంద్రప్రభుత్వం దేశంలోనివ్యవసాయ రంగాన్ని,ప్రభుత్వ రంగ సంస్థలను ఆధాని,అంబానీ లాంటికార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుటకై రైతువ్యతిరేకనల్ల చట్టాలను,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లనుతీసుకువచ్చాడని,ఈచట్టాలనురద్దు చేసేవరకుదశలవారి పోరాటాలకుసిద్ధం కావాలని రైతులకు, కార్మికులకు పిలుపు నిచ్చారు.

ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఎందుర్గయ్య, ఎడ్లరవి కుమార్, పైడిపల్లి రమేష్, ఎం కొమురయ్య, ఐసాంబయ్య, కేమల్లేశం, ఈ సతీష్, ఎండి పాషా, డికృష్ణారెడ్డి, గుండురాజయ్య, గురుదత్తసాయి, ఎన్,బాలకృష్ణ, కాసర్లమల్లేష్, సదయ్య,జనార్ధన్, ప్రేమ్,కుమార్, పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు

### ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం
### డిహెచ్పిఎస్, ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సదస్సు

**గోదావరిఖని. వెలుతురు.నవంబర్ .26**
సుదీర్ఘకాలంపరాయి పాలనలో ఉన్నభారతావని ఎందరో మహాత్ములు, గొప్పవ్యక్తులత్యాగ ఫలితాలతో1947 ఆగస్టు15న స్వాతంత్ర్య భారతంగా అవతరించిందని మరో రెండేళ్ల తర్వాత దేశానికి ఒక రాజ్యాంగం సిద్ధమయ్యిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి ఎంతో మంది మేథావులు దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు.అందుకే ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై విద్యార్థుల్లో అవగాహనను పెంచడానికి రాజ్యాంగ దినోత్సవం జరుపుతున్నామన్నామని పలువురు వక్తలు అన్నారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి, పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సదస్సు, డిహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్మద్దెలదినేష్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కిషన్ ఓజా,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సెక్రటరీ,ఇప్టా,జాతీయ నాయకులుకే స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుబైరంసతీష్, మాట్లాడుతూ200 ఏళు బ్రిటిషర్ల,పాలనలోదోపిడీకి గురై అస్తవ్యస్తమైన భారతావనిని, స్వాతంత్ర అనంతరం ఏకతాటిపైకి నడిపించడంలో మన రాజ్యాంగం కీలక భూమిక పోషించిందన్నారు. 1947లో స్వాతంత్రం లభించిన రెండేళ్లతర్వాత రాజ్యాంగాన్ని1949 నవంబరు 26 నాటి రాజ్యాంగపరిషత్‌లో ఆమోదించి, స్వీకరిం చారన్నారు. 1950జనవరి26 నుంచిభారత రాజ్యాంగంఅమల్లోకి వచ్చిందనీఅప్పటి నుంచిభారత్ గణతంత్రరాజ్యంగా ఆవిర్భ వించింది. ఇక, రాజ్యాంగం పుట్టిన నవంబర్ 26నిగుర్తు పెట్టు కోవాలనే ఆలోచన1979లో అప్పటి సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘ అధ్యక్షులుఎల్.ఎమ్. సింఘ్వీకిఆలోచన వచ్చిందన్నారు. దీంతో నవంబరు26న న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించింది.

భారత ప్రభుత్వం 2015లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్26నిరాజ్యాంగ,దినోత్సవంగా




ప్రకటించిందని, ఆ ఏడాదినవంబరు 19నఒకఅధికార ప్రకటన విడుదల చేసిందన్నారు. అప్పటి నుంచినవంబర్ 26న జాతీయన్యాయ దినోత్సవంగా కాకుండారాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటు న్నాం. అన్నారు. సంవిధాన్ దివస్,జాతీయ చట్ట దినోత్సవం పేర్లతోనూ వేడుకలను నిర్వహిస్తున్నారన్నారురాజ్యాంగ దినోత్సవం రోజునపాఠశాలలు, విద్యాసంస్థల్లో అంబేద్కర్, జీవితంలోని ముఖ్య ఘట్టాలను తెలిసేలాకార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పేద బడుగువర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానోశ్రమించారుని,తన జీవితాన్నే ధారపోశారు. మహనీయుని జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతోప్రేరణ కలిగిస్తుందని, చిన్నప్పటి నుంచి అంబేద్కర్ ఎన్ని కష్టాలు పడ్డారో, కష్టపడిఎలాచదువుకున్నారో, ఈ రోజుల్లో చాలామందికి తెలియదన్నారు, అందువల్ల వాటిని విద్యార్థులు,ప్రజలకు తెలిసేలాఅవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

రాజ్యాంగాన్ని మనం ఆమోదించుకుని నేటికీ నవంబరు 26కు 75ఏళ్లు పూర్తవుతోంది. వేల సంవత్సరాల నాగరికత కలిగిన భారతావనికిఈ ఏడు దశాబ్దాలుపెద్ద విషయం కాదు కానీ, పరాయిపాలన నుంచి విముక్తిపొంది, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా,ఒక లిఖితరాజ్యాంగం కలిగిఉన్న దేశంగా మనకుఎంతో గర్వకారణంఅన్నారు.

రాజ్యాంగంలోని పీఠిక, ప్రాథమికహక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలు ప్రజలకుకవచాలయితే, మిగిలిన విభాగాలు రాజ్యాన్ని తీర్చిదిద్దడానికి,అవసరమైన మార్గాలు,మన రాజ్యాంగంలో జీవించే హక్కు,చట్టం అందరికీ సమానంగారక్షణ కల్పించేహక్కు, స్వేచ్ఛ,దోపిడీకి వ్యతిరేకంగారక్షణ, మతస్వేచ్ఛ హక్కు, అల్పసంఖ్యాకులకు రక్షణ,ఆహక్కుల్ని పొందడానికి అవసరమైతేదేశ అత్యున్నతన్యాయ స్థానానికివెళ్లే ప్రత్యేక హక్కు కల్పించబడ్డాయని,రాజ్యాంగానికి మూలస్తంభాలైన శాసన, కార్యనిర్వహణ, న్యాయవ్యవస్థలు ప్రాథ మికంగా స్వతంత్రమైనవి కానప్పటికీ ఒకదానిపై ఒకటిపరస్పరం ఆధారపడి ఉంటాయని, ఈ మూడింటి కంటే రాజ్యాంగమే గొప్పదని డిహెచ్పిఎస్,నేతలు కందుకూరి రాజారత్నం, మద్దెల దినేష్,అన్నారు. ఈసదస్సులో డిహెచ్పిఎస్, రామగుండం నగర కార్యదర్శి ఎర్రలరాజయ్య, ఎం.ఏగొస్, అరేపల్లి మనస్, కుమార్, గంగారపు ప్రసాద్, పానుగంటిరవి, ఏం.శ్రీనివాస్,రమేష్ కుమార్‌తో పాటు కాలేజ్ సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్, సాంబ శివరావు, రామకృష్ణ, ఉషారాణి,శ్రీదేవి, ప్రసాద్,సవిత తోపాటు పెద్దఎత్తునవిద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో
# రూ.1,30,38,600 విలువ గల 521.544 కిలోల గంజాయి దహనం

### పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

**గోదావరిఖని వెలుతురు, నవంబర్ 26**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా 2021 సంవత్సరంనుండి వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 64, కేసుల్లోనిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వనిషేధిత గంజాయి 521.544, కిలోలను,యన్.డి.పి.యస్.చట్టప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని యఫ్.యస్.ఎల్.కొరకు శాంపిల్, తీసి మిగిలిన మొత్తాన్ని కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్, కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం, కరీంనగర్ జిల్లా మాన కొండూర్, వెంకట రమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ, వద్ద పర్యావరణ, కాలుష్యనియంత్రణ, నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని, దహనంచేసిననిషేధితగంజాయివిలువసుమారు,

1,30,38,600/- రూపాయలు

ఉంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి తెలిపారు.. కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ సీపీ,కమిటీ సభ్యులైన సి.రాజు అడిషనల్ డీసీపీ



అడ్మిన్ రామగుండం, గోదావరిఖనిఎసిపి, ఎంరమేష్,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి,సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ జి.సతీష్, మల్లేష్,అడ్మిన్ ఇన్స్పెక్టర్ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎన్ డి పి ఎస్,యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన కేసులలో నిల్వ ఉన్న గంజాయిని ఈ రోజు దహనం చేయడం జరిగిందనితెలియజేసారు.కొందరు దురుద్దేశ్యంతోఅక్రమార్జనలోభాగంగా అక్రమ గంజాయిసాగు, విక్రయిస్తూపట్టణ, గ్రామీణప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు, గురిచేస్తూమత్తులోకి,దించుతున్నారన్నారు.అసాం ఘీక కార్యకలాపాలకు పాల్పడేవారిని అరికట్టడంకోసం స్థానిక,స్పెషల్ టాస్క్ ఫోర్స్,పోలీసులద్వారా విస్తృతస్థాయిలో తనిఖీలు,నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్ట రీత్య కఠినచర్యలుతప్పవని హెచ్చరించారు. మత్తుకుబానిసలై గంజాయిలాంటిమత్తు పదార్థాలనుసేవించే వారిపైకూడాచట్టపరమైనకేసులునమోదు చేసిపిడి యాక్ట్ కు కూడాఅమలుచేసి జైలుకు పంపడంజరుగుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్.డిసిపి అడ్మిన్,సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖనిఎసిపి ఎం.రమేష్,జైపూర్ ఎసిపి ఎ.వెంకటేశ్వర్లు, టాస్క్,ఫోర్స్ఏసిపి మల్లారెడ్డి,ఏ.ఆర్ ఏసిపి సుందర్రావు, సిసిఆర్బిఇన్స్పెక్టర్ సతీష్,ఆర్ ఐ,లు దామోదర్,మల్లేశం, పాల్గొన్నారు.



## మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత భారత రాజ్యాంగానిది

### - నగర మేయర్ అనిల్ కుమార్

**గోదావరిఖని, నవంబర్ 26, (వెలుతురు):** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగామనదేశాన్ని సమున్నతస్థానంలో నిలబెట్టిన ఘనత భారత రాజ్యాంగానిదని రామగుండం నగర మేయర్ బంగి అనిల్,కుమార్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం, రామగుండంనగర పాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్,అంబేద్కర్ చిత్రపటానికిపూల మాల వేసిన అనంతరం ఆయన రాజ్యాంగ ప్రవేశికచదివారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పౌరులురాజ్యంగం ద్వారాసంక్రమించిన హక్కులతోపాటు భాద్యతలుకూడా నిర్వర్తించాలని అన్నారు.బి.ఆర్. అంబేద్కర్,మార్గ నిర్దేశ్యంలో రూపొందినరాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందించడమే లక్ష్యంగాతమ ప్రభుత్వపరిపాలన కొనసాగుతున్నదని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,పెద్దెల్లి తేజస్విని,బాల రాజ్ కుమార్,నాయకులు సలీం, పెద్దెల్లి ప్రకాష్, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు,డి.ఇ షాభాజ్ సూపరింటెండెంట్ ఆంజనేయులు , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ఐ, కరుణాకర్, హెల్త్ అసిస్టెంట్,సునీల్ రాథోడ్,నగర పాలక సంస్థ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకునికి వైద్య ఖర్చులకు సాయం అందించిన వి.హెచ్.ఆర్. ఫౌండేషన్

**గోదావరిఖని వెలుతురు, నవంబర్ 26**

రామగుండం నియోజకవర్గం 27వ డివిజన్ గాంధీనగర్ కి చెందిన,సమీర్ రహమతుల్లా18 అనేయువకుడు కుటుంబ పరిస్థితుల దృశ్య చదువును మధ్యలోనే ఆపేసి చిన్న చిన్న పనులు చేసుకుంటూ, క్యాటరింగ్ సర్వీసులో పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే ఇటీవల తనపనికివెళ్లి విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో స్థానిక కరీంనగర్‌లోని ప్రైవేట్‌ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు,అయితేతలకు బలమైనగాయం కావడంవల్ల ఇప్పుడే వైద్యులు ఏం చెప్పలేని పరిస్థితి,ఇంత చిన్న వయసులో కుటుంబాన్ని పోషించే బాధ్యత తీసుకున్న ఆ



యువకునికి, వి హెచ్ ఆర్,ఫౌండేషన్ బాసటగా నిలిచింది,27 వ డివిజన్ ఫౌండేషన్ ఇంచార్జ్ ఎన్ యుగేందర్ అభ్యర్థన మేరకు ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం 10000/- రూపాయలను అందించాలని రామగుండం ఫౌండేషన్ టీం సభ్యులకు ఆదేశించారు,వారి ఆదేశానుసారం వి హెచ్ ఆర్,ఫౌండేషన్ రామగుండం ఇన్చార్జ్ సిగిరిరాము ఆధ్వర్యంలో ఆ మొత్తాన్నియువకుని కుటుంబసభ్యులకు అందించారు, ఈ కార్యక్రమంలో వి హెచ్ ఆర్, ఫౌండేషన్ సభ్యులు , సదానందం,రాకేష్ మహమూద్,షఫీ లతోపాటు,స్థానిక మహిళ భారతమ్మ, పాల్గొన్నారు.




## రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 26:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీ డిఫెన్స్ కాలేజీలో యువతరం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వ్యాసరచన , ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథి గా జిల్లా యువజన అధికారి వెంకట రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని, బాధ్యత కలిగిన



పౌరులుగా మెలగాల న్నారు. నేరాల నిర్మూలనకు,అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు ప్రాణాత్యాగం చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వామ్యమైన వారిని ఆదర్శంగా తీసుకొని భావితరాలకు మనం ఆదర్శప్రాయంగా ఉండాలని, దేశ నిర్మాణంలో యువత విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, యువజన సంఘాల నాయకులు తోర్తి శ్రీనివాస్, నక్క ప్రమోద్,సాయి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచానికే గొప్ప ఆదర్శం భారత రాజ్యాంగం..

### రాజ్యాంగ రచన చేసిన గొప్పమహొన్నతుడు బాబాసాహెబ్ అంబేద్కర్

### మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

### మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్



**గోదావరిఖని వెలుతురు, నవంబర్ 26**

ప్రపంచంలోనేఆదర్శనీయమైనరాజ్యాంగాన్ని అందించిన,గొప్ప మహొన్నతుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని,మాజీ మంత్రి,కొప్పుల ఈశ్వర్అన్నారు,ఆల్ ఇండియాఅంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ఆల్ ఇండియాఅంబేద్కర్ యువజనసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అధ్యక్షతన, మంగళవారం

గోదావరిఖని పట్టణంలోని,డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ విగ్రహంవద్ద,75వ భారతరాజ్యాంగ ఆమోదదినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొప్పుల ఈశ్వర్,మాట్లాడారు, భారతదేశసకలజనులకు,రాజ్యాంగపరంగా అహర్నిశలుశ్రమించి హక్కులుకల్పించిన గొప్పమహొన్నతుడు త్యాగజీవిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్అని అన్నారు,తన కుటుంబమంతా త్యాగంచేయడం మూలంగానేఈరోజు భారతదేశంలో ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్నిఏర్పాటు చేసుకోగలిగిన

మన్నారు,భారతదేశ రాజ్యాంగరచనకు కర్త కర్మక్రియ,బాబాసాహెబ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నివారి ఆశయసాధనకుఅన్ని వర్గాలప్రజలుకృషి చేయాలన్నారు, భారతదేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంగీటురాయిగామిగిలిందనిఈ

సందర్భంగావెల్లడించారు,దళిత బహుజన వర్గాలతో పాటు దేశంలోనివసించేప్రతి ఒక్కరికి,కూడాభారత రాజ్యాంగమేఆదర్శనీయమైందన్నారు, ప్రపంచ దేశాలు బాబాసాహెబ్ అంబేద్కర్నుకొనియాడుతున్నాయనిఈ సందర్భంగా గుర్తు చేశారు,దేశంలో ఎక్కడఏవిధంగా,

బి ఆర్ ఎస్ పార్టీ, అధికారంలోఉన్నప్పుడు125 ఫీట్లవిగ్రహాన్ని ఏర్పాటుచేయించిన ఘనతకూడాకేసీఆర్ నాయకత్వంలోని బి,ఆర్ఎస్,ప్రభుత్వానికి,దక్కిందన్నారు, దళిత బహుజన వర్గాలకు అణగారిన వర్గాలకు అండగా నిలుస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులనుఅభినందించారు,బాబాసాహెబ్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అందుకు తనవంతుగాసహకరిస్తాననిఅన్నారు,

రామగుండం మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ మాట్లాడారు, ప్రపంచంలోనే భారత రాజ్యాంగం ఆదర్శనీయమైనదని బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచానికి దిక్సూచిగా మారింది అన్నారు, ప్రజల విముక్తి కోసం చట్టాలను రూపకల్పన చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప మహొన్నతుడని కోరు కంటిచందర్,అన్నారు. సిపిఎం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శివైయాకయ్య మాట్లాడారు,మతోన్మాదం పెరిగిపోతుందని వాటినిఅడ్డుకట్టు వేయడానికి ఐక్య పోరాటాలుచేయాల్సినఅవసరం ఉందన్నారు.

బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి మాట్లాడారు,ప్రజల సమాన హక్కుల కోసం పాటుపడిన మహొన్నతుడు బాబా సాహెబ్,బి.ఆర్ అంబేద్కర్ అన్నారు ఈరోజు దేశ ప్రజలు సమానమైన హక్కులు పొందుతున్నారంటే అదికేవలంబాబాసాహెబ్అంబేద్కర్ కృషి ఫలితమేఅనిఆమె అన్నారు,బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేభారత దేశప్రజలకుస్ఫూర్తిదాయకమనికాంగ్రెస్ పార్టీ రామగుండంకార్పొరేషన్,అధ్యక్షులుకార్పొరేటర్ బొంతల రాజేష్ అన్నారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,సీనియర్ జర్నలిస్టు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన,75వ భారత రాజ్యాంగఆమోద దినోత్సవ సభల్లో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, కార్పొరేటర్లు, జనగామ కవితా సరోజిని,గాదంవిజయనందు,బాదే అంజలి దేవి,కుమ్మరి శ్రీనివాస్, జంజర్లమౌనికరాజు,మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ, బి ఎం ఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య,, ఏఐటీయూసీ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కపంపల్లి స్వామి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీవన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కేంద్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లికుమారస్వామి ,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు

మామిడిపల్లిబాపయ్య,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,జిల్లా కన్వీనర్

లంక సదయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,

రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస,రాజేష్, కాంపల్లిసతీష్,

తెలంగాణ అంబేద్కర్ భవననిర్మాణ కమిటీ చారిటబుల్,ట్రస్ట్, చైర్మన్,నాతరిరాయమల్లు,సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, సలహాదారులు

పులిమోహన్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్,గొర్రె రమేష్,

బిఎస్పీజిల్లాఅధ్యక్షులు ఇరుకులరాజనసయ్య,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంరాష్ట్రకార్యదర్శిపాల,రాజేశం, బత్తుల శంకర్,రాష్ట్ర కార్యవర్గసభ్యులు, ఇరుగురాల కిష్టయ్య, దుబాసి బొందయ్య, ఆకునూరి బాలంకూస్ గద్దల శశిభూషణ్, ఇంటి బిల్లిరవీందర్, పెగడపల్లి నారాయణ, శనిగారపు, రామస్వామి,బోట్ల స్వామి,మున్సిపల్ కార్పొరేషన్,కమిటీ, కన్వీనర్,బూడిద మహేందర్,కో కన్వీనర్ పంజా అశోక్,పుల్లూరి మహేందర్,ఎశ్రీనివాస్ శనిగరపు చంద్రశేఖర్ , కొంకటి వెంకటేష్, దొమ్మటి శేఖర్, ఎండినవాబ్, పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్ ఫలితాలు విడుదల



**హైదరాబాద్, నవంబర్ 26 (వెలుతురు):** తెలంగాణ జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సబ్జెకుల ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా జేఎల్ ఎకనామిక్స్ ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా విడుదల చేసింది. ఎకనామిక్స్, ఎకనామిక్స్ ఉర్దూ మీడి యం పోస్టులకు ఎంపికైన వారి ఫలితాలను ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచి నట్టు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. మరోవైపు జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టుల భర్తీలో భాగంగా ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతుంది. నేడు మరి కొంతమంది అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో ప్రకటించింది. బోటనీ, హిందీ, తెలుగు, జువాలజీ అభ్యర్థులకు మంగళవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వెరిఫికేషన్‌ను నిర్వహిస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు.

ఈ రోజు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు గైర్హాజరైన వారికి ఈ నెల 27న (బుధవారం) రిజర్వ్‌డేలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టవల్సిన గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. నవంబర్ 27వ తేదీతో తుది గడువు ముగియనుండగా.. దానిని డిసెంబర్ 3వ తేదీ వరకు పొడిగించినట్టు బోర్డు కార్యదర్శి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.100 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12వ తేదీ వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 17వ తేదీ వరకు, రూ. 1000 ఆలస్య రుసుముతో డిసెంబర్ 24, రూ.2000 ఆలస్య రుసుముతో జనవరి 1 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.జేఈఈ మెయిన్స్ తొలి విడతకు దరఖాస్తు ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. దరఖాస్తుల్లో దొర్లిన తప్పుల సవరణకు నవంబర్ 26, 27 తేదీల్లో అవకాశం ఇస్తున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది.

ఈ రోజు, రేపు వెబ్‌సైట్‌లో ఎడిట్ ఆప్షన్ ద్వారా తప్పులను సవరించుకోవచ్చని తెలిపింది. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, పదో తరగతి, 12వ తరగతి, పాన్‌కార్డు నంబర్, పరీక్ష కేంద్రం, మీడియం వివరాలను మార్చుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే మొబైల్ నంబర్, ఈ-మెయిల్, అడ్రస్, ఎమర్జెన్సీ కాంట్రాక్ట్ నంబర్, ఫొటోను మాత్రం మార్చుకోవడానికి వీలులేదు.

# చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలే

### ఫుడ్ పాయిజన్ ఘటనలపై దాసోజు శ్రవణ్ ధ్వజం

### విద్యార్థులు చనిపోతున్నా చలనం ఉండదా.. ?

### కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంజన్ రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్, నవంబర్ 26(వెలుతురు):** గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టళ్లలో మరణమృదంగాలా అని మండిపడ్డారు. ఎవరిదీ పాపమని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఉరఫ్ విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం, అసమర్థత కారణంగా తన సొంత జిల్లాలోని మక్తల్ మండలం మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మళ్లీ ఫుడ్ పాయిజన్ జరిగిందని దాసోజు శ్రవణ్ అన్నారు. మధ్యాహ్న భోజనం తిని పలువురు విద్యార్థులకు వాంతులు, తల నొప్పి, కడుపు నొప్పితో విద్యార్థులు విలవిలలాడిపోయారని పేర్కొన్నారు. మక్తల్ ఆస్పత్రికి 30 మంది విద్యార్థులను తరలించారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 48 మంది ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల మరణించారని దాసోజు శ్రవణ్ తెలిపారు. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారని అన్నారు. ఈ పాపం ఎవరిదీ అని ప్రశ్నించారు. ప్రత్యేక విద్యా శాఖ మంత్రి, పూర్తి బాధ్యతలతో ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించకుండా రేవంత్ రెడ్డి నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి ఢిల్లీలో బిజీ బిజీగా ఉన్నారని.. ప్రిన్సిపల్ సెక్రటరీ హైదరాబాద్‌లో బిజీగా ఉన్నారని.. ఈ ఘటనలపై కనీస రివ్యూ కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం మీద బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో తమ నిర్లక్ష్యంతో, అసమర్థతతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరనేరానికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరూ ప్రజాకోర్టులో శిక్షార్హులే అని స్పష్టం చేశారు. విద్యార్థులు మరణిస్తున్నా ఈ ప్రభుత్వంలో చలనం ఉండదా అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శిం చారు. ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురై 20 రోజులకు పైగా చికిత్స పొంది గురుకుల విద్యార్థిని శైలజ మరణించిన మరుసటి రోజే.. మళ్లీ ఉమ్మడి పాలమూరులో ఫుడ్ పాయిజన్ ఘటన చోటుచేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ కావడంతో 30 మందికిపైగా విద్యార్థులు అస్వస్థతకు గురి కావడానికి ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే కారణమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఇప్పటికీ విద్యాశాఖ, హోం శాఖ, మున్సిపల్ శాఖ మంత్రుల నియామకానికి దిక్కేలేదు అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వంలోని అనేక శాఖల మీద పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. ఏడాది పాలనలో గురుకుల విద్యను దిగజార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఎవరెస్టు శిఖరం ఎత్తుగా ఉన్న గురుకులాల ప్రతిష్టను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని అన్నారు.

ప్రతిరోజు రాష్ట్రంలో ఏదో ఒక గురుకుల పాఠశాల, వసతీగృహంలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగుచూస్తున్నా ప్రభుత్వం కనీసం సమీక్షించడం లేదని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. గిరిజన విద్యార్థి శైలజ మరణం ముమ్మాటికి ప్రభుత్వం హత్యే అని ఆరోపించారు. గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్‌చేశారు. మధ్యాహ్నం భోజనం తిని అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన విద్యార్థులకు నాణ్యమైన చికిత్స అందించాలన్నారు.

## జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం..

### ప్లాస్టిక్ బ్యాగుల తయారీ పరిశ్రమలో పెద్ద ఎత్తున మంటలు

**హైదరాబాద్, నవంబర్ 26(వెలుతురు):** జీడిమెట్ల పారిశ్రామి వాడలో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్లాస్టిక్ బ్యాగుల తయారీ పరిశ్రమలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలు ఆర్పుతున్నారు. నాలుగు ఫైరింజన్‌లు, ఆరు వాటర్ ట్యాంకర్‌ల సాయంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి ఆరు గంటలుగా మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నా ఇప్పటికి మంటలు అదుపు కాలేదు. ఘటనా స్థలంలో పరిస్థితిని జీడిమెట్ల సీఐ, బాలనగర్ ఏసీపీ పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం లేదని పోలీసులు తెలిపారు. అయితే భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.








మనం మన ఆహారంతోపాటుగా అనుసరించే అంశాలలో నీరు తాగడం కూడా ఒకటి. అంతేకాదు, ఇది మనలో అనేక మందికి తప్పనిసరి అలవాటుగా ఉంటుంది. అవునా? ఆహారం సులభంగా కడుపులోకి వెళ్ళాలన్న ఆలోచనతో నీరు తరచుగా తీసుకోవడం జరుగుతుంటుంది. కొందరైతే ఆహారం కన్నా అధికంగా నీటిని తీసుకుంటూ ఉంటారు. లేనిచో దాహంతో కూడిన అనుభూతికి లోనవుతూ ఉంటారు. నీరు ఎంత గొప్పదయినప్పటికీ, జీవితంలో మనకు అందుబాటులో ఉండే అమృతం వలె ఉన్నప్పటికీ, రోజులో తరచుగా తీసుకుంటున్నాకూడా, భోజనం చేసేటప్పుడు సాధ్యమైనంత తక్కువగా వినియోగింపబడాలని గుర్తుంచుకోండి. కొందరైతే ఆహారం పూర్తిగా తీసుకున్న తర్వాత, ఒకేసారి నీటిని స్వీకరిస్తుంటారు. కానీ ఎంత సమయం తర్వాత తీసుకోవాలి, మరియు ఎంత మోతాదులో తీసుకోవాలి అన్న విషయాలు కూడా ప్రామాణికంగా ఉంటాయి.



మొదట్లో ఈ నియమాన్ని అనుసరించడం కొంచెం అసాధ్యంగానే అనిపించవచ్చు, కానీ అలవాటుగా చేయడం మొదలుపెడితే క్రమంగా సులభమవుతుంది. ఇవన్నీ చదివిన తరువాత, మీ తల తిరిగే ప్రశ్న ఒకటి మెదులుతుంది. ఆహారం తీసుకున్న వెంటనే నీరు తాగవచ్చా? లేక కొంత సమయం వేచి ఉండాలా? అయితే ఎందుకు? ఆహారం తీసుకున్న తర్వాత, తక్షణమే నీరు ఎందుకు త్రాగకూడదు?

## భోజనం చేసిన ఎంత సమయం తర్వాత
# నీళ్ళు తాగాలి?

ఆహారం తరువాత మాత్రమే నీటిని పరిహరించాలి అన్నది తప్పు అని గ్రహించాలి. వాస్తవానికి ఇది మూడు విధాల ప్రక్రియగా ఉంటుంది. ఆహారం ముందు, ఆహారం తీసుకునే సమయంలో మరియు ఆహారం తీసుకున్న తర్వాత నీటిని తీసుకోవలసి ఉంటుంది. అది కూడా కొద్ది మొత్తాలలో.

ఆహారం తీసుకున్న తర్వాత నీటిని తీసుకునేందుకు కనీసం అరగంట వేచి ఉండాలని గుర్తుంచుకోండి. మరియు గ్లాసును మించిన మోతాదు లేకుండా చూసుకోండి. ఎందుకంటే, మనం మన ఆహారాన్ని జీర్ణం చేసుకోవడానికి సుమారుగా రెండు గంటల సమయం పడుతుంది. ఆహారం, మన అన్నవాహిక నుండి జీర్ణాశయానికి, ఆతర్వాత మన పెద్దపేగుకు చేరి, చివరకు మన శరీరం నుంచి బయటకు విసర్జించబడుతుంది.

మన దేహం ఆహారాన్ని జీర్ణం చేసే సమయంలో ఉత్పత్తి అయ్యే ఒక నిర్దిష్ట ద్రవం, ఘననిష్పత్తిలో ఉంటుంది. ఆహారం తిన్న తరువాత నేరుగా నీటిని సేవించినప్పుడు ఈ సంతులనం అంతరాయానికి గురవుతుంది. ఇది ఆహారం జీర్ణం కావడానికి తీసుకునే సహజ సమయాన్ని అస్తవ్యస్తం చేయడంతో పాటుగా, సాధారణం కన్నా అధిక క్యాలరీల వినియోగానికి దారితీస్తుంది. అంతేకాకుండా కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలకు దారితీస్తుంది.

ఆహారం మరియు నీటిని వినియోగించే సమయంలో, కనీసం 30 నిమిషాల వ్యవధి ఉండాలని సిఫార్సు చేయబడుతుంది. ఈ 30 నిముషాలలో మన శరీరం జీర్ణక్రియలలోని తరువాతి దశలోనికి ప్రవేశిస్తాయి. ఆహారంతో పాటుగా నీరు అధికం తీసుకోవడం మూలంగా జీర్ణక్రియ ప్రక్రియలకి అంతరాయం ఉంటుంది. కానీ కాస్త వ్యవధిని ఇచ్చిన తర్వాత నీటిని కొద్ది మొత్తాలలో తీసుకోవడం ద్వారా, జీర్ణక్రియలు సులభంగా జరిగేందుకు వీలవుతుంది. ఆహారం తీసుకున్న తర్వాత నేరుగా నీటిని తాగడం మూలంగా జీర్ణక్రియలో అత్యంత ముఖ్యమైన జీర్ణ రసాలు మరియు ఎంజైములు కూడా కరిగింపబడుతాయి. క్రమంగా ఈ ఎంజైములు తక్కువగా ఉన్న కారణంగా మన శరీరంలో ఆమ్ల స్థాయిలు పెరిగేందుకు దారితీస్తుంది. క్రమంగా గుండెల్లో మంట, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు కూడా దారితీస్తుంది. ఒక్కోసారి తీసుకునే ఆహారాన్ని అనుసరించి తీవ్రతరం కూడా కావొచ్చు.

ఆహారాన్ని జీర్ణం చేసే సమయంలో, కొన్ని అవసరమైన పోషకాలు కూడా శరీరం ద్వారా శోషించబడతాయి; అయితే, భోజనం తరువాత నేరుగా నీటిని తాగడం మూలంగా, పోషకాలు శోషించుకునే ఆస్కారం లేక, నేరుగా జీర్ణవ్యవస్థకు తరలించబడుతాయి. క్రమంగా మీరు ఎంత పోషకభరితమైన ఆహారం తీసుకున్నా కూడా, సరైన పోషకాలు మీ శరీరానికి అందకుండా జీర్ణమైపోతాయి.

భోజనం తర్వాత నేరుగా నీటిని తీసుకునే అలవాటు కారణంగా, ఈ ప్రక్రియ జీర్ణక్రియను ప్రభావితం చేయడమే కాకుండా, మనం తీసుకునే ఆహారంలోని నాణ్యతను కూడా దెబ్బతీస్తుంది. అన్నిటిని మించి, నీటికి సహజ సిద్దంగా ఆహార ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించే లక్షణాన్ని కలిగి ఉంటుంది. క్రమంగా మనం వినియోగించే అన్నిరకాల ఆహారాలకి చల్లదనాన్ని జోడిస్తుంది. కావున అతిశీతల నీటిని ఆహారం సమయంలో వినియోగించడం కూడా కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుందని గుర్తుంచుకోవాలి.

ఇది మన శరీరాలకి నిజంగా ప్రతికూలమైన అంశంగా ఉంటూ, స్థూల కాయానికి కూడా దారితీస్తుందని చెప్పబడుతుంది. జీర్ణక్రియ ప్రక్రియను ప్రధానంగా ప్రభావితం చేయడం ద్వారా, జీర్ణ వ్యవస్థలో మిగిలిపోయిన జీర్ణంకాని ఆహారం ద్వారా అదనపు కొవ్వు నిక్షేపాలను పెంచడం ద్వారా ఊబకాయానికి దారితీయవచ్చు. మన శరీరంలో పేరుకుని ఉండే జీర్ణంకాని ఆహారం నుండి వెలువడే గ్లూకోజ్, కొవ్వుగా మారుతుంది. క్రమంగా మన శరీరంలో స్థానం ఏర్పరచుకుంటూ ఉంటుంది.

దీని మూలంగా మన శరీరంలోని ఇన్సులిన్ స్థాయిలు పెరగడమే కాకుండా రక్తంలోని చక్కెర స్థాయిలు కూడా పెరగడానికి కారణమవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం మూలంగా మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులకు దారితీస్తుంది.

ఊబకాయం మరియు మధుమేహం మాత్రమే కాకుండా, ఆహారం తరువాత నేరుగా నీటిని తీసుకోవడం ద్వారా, యూరిక్ యాసిడ్ స్థాయిలు, ఎల్ డిఎల్ కొలెస్ట్రాల్, వి.ఎల్.డి.ఎల్ మరియు ట్రైగ్లిజరైడ్లు కూడా పెరుగుతాయి. అన్నివేళలా మిమ్మల్ని మీరు హైడ్రేట్‌గా ఉంచుకోవాలని మరియు సాధ్యమైనంత వరకు నీటిని తాగాలని, క్రమంగా భోజనం విషయంలో, ఆహారం తీసుకున్న ముప్పై నిమిషాల తరువాత, నీరు తాగేలా అలవాటు చేసుకోండి. ఈలోపు అవసరమైతే ఒక సిప్ తీసుకోండి. ఏ అలవాటు కూడా అంత తేలికగా వెంటనే అలవడడం సాధ్యం కాదు. కానీ ఆరోగ్యం దృష్ట్యా ఆలోచన చేస్తే, ఒక క్రమశిక్షణ మరియు పట్టుదలమీద దేన్నైనా సాధించవచ్చునని గుర్తుంచుకోండి.

మీరు తీసుకునే ఈ చిన్నఅడుగును ఒక అలవాటుగా చేసుకోవడం ద్వారా మీకు మంచి జీర్ణ వ్యవస్థను అందివ్వగలుగుతుంది. కాబట్టి, నీటిని తరచుగా తాగండి, కేవలం ఆహారం తీసుకునే సమయంలో మాత్రమే కొన్ని జాగ్రత్తలు అనుసరించవలసి ఉంటుందని గుర్తుంచుకోండి.

### ఎల్ డిఎల్ (తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రోటీన్లు, చెడు కొలెస్ట్రాల్):

దీన్నే చెడు కొలెస్ట్రాల్ అని కూడా వ్యవహరిస్తారు. పైన చెప్పిన విధంగా మన శరీరంలోని జీర్ణంకాని ఆహారం, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడానికి దారితీసే ఫ్యాట్ గా మారుతుంది. అంతేకాక, ఎల్.డీ.ఎల్ కొలెస్టరాల్ స్థాయిలు పెరిగిననప్పుడు, ధమనులు, సిరల మధ్యలో కొవ్వు నిక్షేపాలు పేరుకునిపోవడం ద్వారా గుండెకు రక్తసరఫరాలో ఆటంకం ఏర్పడుతుంది. క్రమంగా ఈ పరిస్థితి శరీరంలో రక్తపోటును పెంచుతుంది, ఇది తరచుగా జరుగుతున్న ఎడల, గుండెపోటుకు కూడా దారితీస్తుంది.

### వి.ఎల్.డి.ఎల్ (అతి తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రోటీన్లు):

ఎల్.డీ.ఎల్ కన్నా అధ్వాన్నమైన చెడు కొలెస్ట్రాల్ వి.ఎల్.డి.ఎల్. మన శరీరంలో వి.ఎల్.డి.ఎల్, జీర్ణ క్రియలు సక్రమంగా లేకపోవడం మూలాన పెరుగుతుంది. మరియు దీర్ఘకాలికంగా వి.ఎల్.డి.ఎల్ స్థాయిలు పెరిగుతున్న ఎడల, అది ప్రాణాంతకం కావొచ్చు.

### యూరిక్ ఆమ్లం:

యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం మూలాన మోకాళ్ల నొప్పులు, భుజం నొప్పులు కలగడంతో పాటుగా, మణికట్టు కీళ్లలో కూడా నొప్పి పెరిగేందుకు కారణంగా తయారవుతుంది. ఇది చీలమండలు, మోచేతులు, మణికట్టు వంటి ప్రదేశాలలో వాపుకు దారితీస్తుంది.

### ట్రైగ్లిసరైడ్స్

జీర్ణంకాని ఆహార నిక్షేపాలు పేరుకుని పోవడం, భోజనం తర్వాత నేరుగా నీరు సేవించడం మూలాన ట్రైగ్లిసరాయిడ్స్ స్థాయిలు పెరగడానికి దారితీస్తుంది. ట్రైగ్లిసరాయిడ్స్ అనేవి ప్రాథమికంగా సహజ కొవ్వులుగా, మరియు నూనెల్లో ప్రధానమైన భాగాలుగా ఉంటాయి. అందువలన, అధిక ట్రైగ్లిజరైడ్ స్థాయిలు గుండె ప్రమాదాలకు దారితీయవచ్చు మరియు అత్యంత తీవ్రమైన పరిస్థితుల్లో మెదడు లేదా గుండెకు పూర్తిగా రక్తసరఫరాను ఆపివేసి, ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. అంతేకాక, కొంత మంది ఆహారం తిన్న తరువాత ఐస్ కోల్డ్ వాటర్ త్రాగడానికి మొగ్గు చూపుతారు, ఇది జీర్ణక్రియలను పూర్తిగా చంపేస్తుంది. ఇది మన శరీరంలో జీర్ణంకాని ఆహారం పేరుకుపోవడం, గుండె వైఫల్యం, మధుమేహం మరియు ఊబకాయం వంటి తీవ్ర పరిస్థితులకు కారణంగా మారుతుంది. అందువల్ల, మన జీవితంలో నీరు ఒక ముఖ్యమైన భాగంగానే కాకుండా కొన్ని పరిమితులతో కూడుకుని ఉంటుందని గుర్తుంచుకోవలసి ఉంటుంది. మరియు రోజులో 8 లీటర్ల కంటే తక్కువ నీటిని సేవించరాదని చెప్పబడుతుంది. అయితే దేనికైనా ఒక సమయం, సందర్భం ఉంటాయని మరచిపోకూడదు.

# ప్రసవానంతరం ప్రశాంతంగా...

శిశువుకు జన్మనివ్వడం అనేది కేవలం శారీరక విషయమేమీ కాదు. అది స్త్రీ మనసును అమితంగా ప్రభావితం చేసే అంశం. సహజంగా ప్రసవం అనేది ఎక్కువ మందిలో ఆనందోద్వేగాన్ని నింపుతుంది. కానీ కొంత మందిలో అది కొన్ని మానసిక సమస్యలకు కూడా కారణం అవుతుంది. ఈ ప్రసవానంతర సమస్యలు (పోస్ట్‌పార్టమ్ బ్లూస్) ఒక్కొక్కరిలో ఒక్కో లక్షణంతో బయటపడుతుంటాయి. ఈ కారణంగా కొందరు తీవ్రమైన డిప్రెషన్‌కు గురయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇందుకు గల కారణాలేమిటో ఇప్పటి వరకూ అంత స్పష్టంగా తెలియదు గానీ, ప్రసవించగానే ప్రొజెస్టరాన్ హార్మోన్ నిల్వలు భారీగా పడిపోవడం ఒక ప్రధాన కారణం అన్నది ఎండోక్రినాలజిస్టుల అభిప్రాయం. అయితే బిడ్డకు చనుబాలు



ఇస్తున్నప్పుడు ప్రొలాక్టిన్ విడుదల కావడంతో ఆమె మనసు శాంతించే అవకాశాలు ఉంటాయి. మందులు లేకుండానే రుగ్మత నుంచి బయటపడేలా చేసే ఒక సహజ మార్గమిది. అయితే ఈ ప్రయోజనం అందరికీ ఉండదు. మిగతా కొందరిలో వివిధ ప్రతికూల లక్షణాలు కనిపిస్తాయి.

వాటిల్లో ఆకలి తగ్గిపోవడం, నిద్రలేమి, ఏకాగ్రతా లోపాలు, ఆత్మన్యూనతా భావం వంటి లక్షణాలు ఉంటాయి. ఈ పరిస్థితిలో మానసిక వైద్యులు యాంటీడిప్రెషంట్లు, ట్రాంక్విలైజర్లు సూచిస్తుంటారు. పైన పేర్కొన్న లక్షణాలతో పాటు కొందరిలో నిరంతరమైన ఆందోళన, అసహనం, ఒళ్లంతా చెమటలు పట్టడం, మగతగా ఉండడం, గుండెదడ, కండరాలు బిగుసుకుపోవడం వంటివి కూడా కనిపిస్తాయి. ఈ స్థితిలో మానసిక వైద్యచికిత్సలు అవసరమైతే కౌన్సెలింగ్ కూడా ఇప్పించాలి. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు కూడా కొన్ని విధులు నిర్వహించాలి. ముఖ్యంగా....

మెలో ఉన్న లక్షణాలన్నీ ప్రసవానంతర రోజుల్లో అందరిలోనూ కనిపించేవేనని చెప్పాలి. అదే సమయంలో అవన్నీ తాత్కాలికమేనని, శరీరం కాస్త శక్తి పుంజుకోగానే అన్నీ సర్దుకుంటాయని కూడా చెప్పాలి.

భర్త లేదా ఇతర కుటుంబ సభ్యులు ప్రతి విషయంలోనూ చేదోడుగా ఉండాలి. అలా ఉన్నవారిలో ఈ సమస్యలు చాలా తక్కువగానే ఉంటాయి. ప్రత్యేకించి పాప ఆలనాపాలనా అంతా తల్లిపైనే వదిలేయకుండా, ఇంట్లో వాళ్లే అవన్నీ చూసుకోవాలి.

పిల్లల పోషణలో బాగా అనుభవం ఉన్న మహిళలు సాధ్యమైనంత ఎక్కువ సమయం ఆమెతో ఉండే ఏర్పాట్లు చేయాలి. ఈ స్థితిలో దూర ప్రయాణం గానీ, కొత్త ఉద్యోగాలకు లేదా కొత్త ప్రదేశాలకు తీసుకువెళ్లడంగానీ చేయకూడదు. విశ్రాంతి సమయాన్ని బాగా పెంచాలి. ఆ సమయంలో పిల్లలు ఆమెను ఇబ్బంది పెట్టకుండా చూడాలి.

ఎప్పుడూ ఒంటరిగా ఉంచకూడదు. రిలాక్స్ అయ్యే అవకాశాలు పెంచడంతో పాటు, ఆమె తన ఆత్మీయులను కలిసే అవకాశం కలిగించాలి. ఒక శిశు వైద్యుడు, ఒక మానసిక వైద్య నిపుణుడు అవసరమైనప్పుడు అందుబాటులో ఉండే ఏర్పాట్లు చేసుకోవాలి.

# ఇవి తింటే బరువు పెరగరట..?

మామూలుగా ఏవి ఎక్కువగా తింటే బరువు పెరుగుతారన్న విషయం చాలా మందికి తెలిసే ఉంటుంది. కానీ బరువును తగ్గించే ఆహారపదార్థాలేమిటన్న విషయం చాలా మందికి తెలియకపోవచ్చు ఆరు రకాల ఆహారాల వల్ల బరువు పెరగరని నిపుణులు చెబుతున్నారు. ఉడికించిన కోడిగుడ్డు తింటే బరువు తగ్గుతారట! దీనిలోని ల్యూసిన్ అనే అమైనో యాసిడ్ బరువు తగ్గించడానికి సహాయపడుతుందట. అలాగే దానిమ్మ గింజలు ఎన్ని తిన్నా మంచిదే అని చెబుతున్నారు నిపుణులు. కొన్ని గింజలు తిన్నా కడుపు నిండిన ఫీలింగ్ కలిగి ఆహారం తీసుకోవలన్న కోరిక నశిస్తుందట! ఇక ఆహార పదార్థాల తయారీకి ఆలివ్ ఆయిల్ ఉపయోగిస్తే మంచిదని వారు చెబుతున్నారు. ఈ నూనెలోని మోనో శాచ్యురేటెడ్ ఫ్యాటీ



యాసిడ్స్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను కాపాడతాయి. కాబట్టి బరువు పెరిగే సమస్యే లేదు.

చేపల్లో కొవ్వు ఉండదు. అందుకే క్యాలరీలు చాలా తక్కువ. కాబట్టి మాంసాల జోలికి పోకుండా వీలైనంత ఎక్కువగా చేపలు తింటే నాన్ వెజ్ తిన్న ఫీలింగూ ఉంటుంది, బరువూ పెరగరు. పచ్చని కాయగూరలు, ఆకుకూరల్లో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల త్వరగా కడుపు నిండినట్టు అనిపిస్తుందట. కాబట్టి ముదురు ఆకుపచ్చ రంగుల్లో ఉండే కూరగాయలను ఎక్కువగా తింటే బరువు పెరగరు. వెజిటబుల్ సూప్స్ వల్ల కూడా క్యాలరీలు పెద్దగా పెరగవు. పైగా భోజనం ముందు వాటిని తాగితే కడుపు నిండినట్టు అనిపించి ఎక్కువ తినం.

# జిమ్ రూల్స్

జిమ్‌కి వెళ్లి వ్యాయామం చేయటం మీదే దృష్టి పెడతాం. కానీ అందుకోసం వేసుకోవలసిన దుస్తులు, షూ గురించి పెద్దగా పట్టించుకోం. కానీ వ్యాయామం సౌకర్యంగా ఉండాలన్నా, వ్యాయామం వల్ల శారీరక సమస్యలు తలెత్తకుండా ఉండాలన్నా జిమ్ డ్రస్సింగ్‌లో కొన్ని నియమాలు పాటించాలి. అవేంటంటే...

**షూ:** సింపుల్ వర్కవుట్‌కి ఉపయోగపడే బేసిక్ రన్నింగ్ షూస్ వేసుకోవాలి. వ్యాయామం చేసే సమయంలో కాలి కీళ్ల దెబ్బతినకుండా ఉండాలంటే మేలు రకం స్పోర్ట్స్ షూ వేసుకోవటం తప్పనిసరి.

**హుడీ:** హుడీ వేసుకోవటం అలవాటున్నా లేకపోయినా అప్పుడప్పుడూ వేసుకుని వ్యాయామం చేస్తూ ఉండాలి. ఇది వేసుకుని వ్యాయామం చేయటం వల్ల చమట ఎక్కువగా పట్టి అదనపు కిలోలు తరుగుతాయి.

**చమట పీల్చుకునే టీషర్ట్:** ట్రైనింగ్ టీషర్ట్స్ ఎంచుకోవాలి. వ్యాయామం చేయటం వల్ల చమట పట్టి, ఆ చమటతో టీషర్ట్ తడిసిపోతే... అలాగే వర్కవుట్ చేయటం మనతోపాటు పక్కనున్నవాళ్లకూ అసౌకర్యంగా ఉంటుంది. కాబట్టి స్వెట్ రెసిస్టెంట్ మెటీరియల్‌తో తయారైన టీషర్ట్‌నే వేసుకోవాలి.

**ఫిట్‌నెస్ ట్రాకర్:** ఫిట్‌నెస్ గురించి అప్ టు డేట్ ఉండాలంటే ఫిట్‌నెస్ ట్రాకర్ ధరించాలి. గుండె కొట్టుకునే వేగం, ఖర్చయ్యే కెలోరీల లెక్క తెలియటం కోసం జిమ్‌కి వెళ్లేటప్పుడు ఫిట్‌నెస్ ట్రాకర్‌ని వెంట తీసుకెళ్లండి.

**తాజా సాక్స్:** వారం మొత్తానికి సరిపడా ఏడు జతల సాక్స్ ఉంచుకోవాలి. రోజూ సాక్స్ మారుస్తూ ఉంటే అవి దుర్వాసన రాకుండా



ఉంటాయి. పాదాలకు ఇన్‌ఫెక్షన్ రాకుండా ఉంటుంది.



## కీర్తి విశ్వరూపం..

సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ 'బేబీ జాన్' సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. వరుణ్ ధావన్ కి జోడీగా ఈ చిత్రంలో కీర్తి సురేష్ నటించింది. డిసెంబర్ 20న ఈ మూవీ థియేటర్స్ లోకి రాబోతోంది. అట్లీ ఈ సినిమాని హిందీలో భారీ బడ్జెట్ తో నిర్మించారు. విజయ్ 'తెరి' మూవీకి రీమేక్ గా ఈ చిత్రం తెరకెక్కింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కీర్తి సురేష్, వరుణ్ ధావన్ మీద చిత్రీకరించిన డ్యూయెట్ తాజాగా ప్రేక్షకుల ముందుకొచ్చింది.

థమన్ ఈ సినిమాకి మ్యూజిక్ అందించారు. ఇక ఈ సాంగ్ లో కీర్తి సురేష్ గ్లామర్ అండ్ బోల్డ్ లుక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. అలాగే ఆమె బోల్డ్ లుక్స్ ఇప్పుడు సౌత్ లో చర్చనీయాంశంగా మారాయి. నిజానికి కీర్తి సురేష్ సౌత్ లో ఇప్పటి వరకు గ్లామర్ అండ్ బోల్డ్ లుక్స్ లో కనిపించలేదు. ఎక్కువగా పక్కింటి అమ్మాయి తరహా పాత్రలు చేసింది. కొన్ని సినిమాలలో గ్లామర్ రోల్స్ చేసిన కూడా మరీ శృతి మించి అందాల ప్రదర్శన చేయలేదు.

ఇందులో డాన్స్ పెర్ఫార్మెన్స్ తో కీర్తి సురేష్ మెప్పించడమే కాకుండా అదిరిపోయే గ్లామర్ అవుట్ ఫిట్ లతో కాస్తా బోల్డ్ గా కనిపించి మెస్మరైజ్ చేసింది. కీర్తి సురేష్ లో ఇప్పటి వరకు చాలా మంది ఇలాంటి యాంగిల్ ని చూడలేదు. అయితే క్యారెక్టరైజేషన్ కి తగ్గట్లుగా తనని తాను మార్చుకోవడానికి సిద్ధం అని 'బేబీ జాన్' తో ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయ్యింది. అనుపమ పరమేశ్వరన్ కూడా కెరియర్ ఆరంభంలో సింపుల్ పాత్రలలోనే ఎక్కువగా కనిపించింది.

## అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో శ్రీలీల



టాలీవుడ్ యాక్టర్ బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. బాలకృష్ణ సీజన్ 4లో ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ కొత్త కొత్త సెలబ్రిటీలతో సందడి చేస్తున్నాడు. ఇటీవలే పుష్ప 2 ది రూల్ ప్రమోషన్స్‌లో భాగంగా పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో బాలకృష్ణతో సందడి చేశాడని తెలిసిందే. ఈ ఎపిసోడ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. భగవంత్ కేసరిలో బాలకృష్ణతో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోకు మంచి ప్రశంసలు దక్కాయి. తాజాగా బాలయ్య, శ్రీలీల మరోసారి సందడి చేయబోతున్నారన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజాగా మరో అతిథిగా డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలను ఫైనల్ చేశారు మేకర్స్. శ్రీలీల అన్‌స్టాపబుల్ తాజా ఎపిసోడ్ షూట్‌లో జాయిన్ అయింది. స్లీవ్ లెస్ టాప్, చీరకట్టులో క్యారవాన్ ముందు హొయలు పోతున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రీలీల ఎపిసోడ్ ప్రోమో ఎప్పుడొస్తుందనేది తెలియాల్సి ఉంది. అన్‌స్టాపబుల్ షోలో శ్రీలీల తర్వాత రాబోయే గెస్ట్ నవీన్ పొలిశెట్టి అని ఫిలింనగర్ సర్కిల్ టాక్.

## హ్యాండ్సమ్‌గా కింగ్



టాలీవుడ్ కింగ్ నాగార్జున వయసు ఆరు పదులు దాటినా మూడు పదుల వయసు వాడి మాదిరిగానే కనిపిస్తూ ఉంటారు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇద్దరు కొడుకులు హీరోలుగా ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయినా ఇప్పటికీ నాగార్జున వారికి సోదరుడిగానే కనిపిస్తూ ఉంటారు. సాధారణంగా ఆరు పదుల వయసులో చాలా మంది సొంతంగా నడవలేక ఇబ్బంది పడుతూ ఉంటారు. అలాంటిది కింగ్ నాగార్జున మాత్రం ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాల్లో నటిస్తూ, షో లు చేస్తూ సోషల్ మీడియా ద్వారా ఇలాంటి ఫోటో షూట్స్ ను రిలీజ్ చేయడం ద్వారా ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారు.

ఎప్పుడూ నాగ చైతన్య, అఖిల్ కు అన్నగా కనిపిస్తున్నాడు అంటూ నాగార్జున గురించి ఫ్యాన్స్ మాట్లాడుకుంటూ ఉంటారు. కానీ ఈసారి ఏకంగా వారిద్దరికీ తమ్ముడిగా నాగార్జున కనిపిస్తున్నాడు అంటూ నాగ్ లేడీ ఫ్యాన్స్‌తో పాటు అంతా మాట్లాడుకుంటూ ఉన్నారు. నాగార్జునను ఇంత యంగ్‌గా చూడటం ఆశ్చర్యంగా ఉందని పలువురు కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఇద్దరు కొడుకుల కంటే హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నారు అంటూ ఈ ఫోటోలను తెగ షేర్ చేస్తూ అక్కినేని అభిమానులతో పాటు ప్రతి ఒక్కరూ కామెంట్స్ చేస్తూ అభినందిస్తున్నారు.

ఈ స్థాయి అందం కేవలం నాగ్ కే సొంతం అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నన్ను సెకండ్‌హ్యాండ్ అన్నారు : సమంత



నాగచైతన్యతో విడాకుల గురించి సమంత తాజాగా మరోసారి స్పందించారు. డివోర్స్ తర్వాత తనపై చాలా రూమర్స్ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎన్నో ట్రోలింగ్స్‌ను ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చారు. కొందరు తనను 'సెకండ్ హ్యాండ్' అని కామెంట్ చేశారని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత మాట్లాడుతూ.. 'విడాకులు తీసుకుంటే దాన్ని జనం ఫెయిల్యూర్‌గా పరిగణిస్తారు. ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవడం చాలా కష్టంగా ఉంటుంది. పెళ్లైన నాలుగేళ్లకే చైతన్యతో విడాకులు తీసుకున్న తర్వాత నేను ఎన్నో తీవ్రమైన ట్రోలింగ్స్‌ను ఎదుర్కొన్నా. నన్ను కొందరు 'సెకండ్ హ్యాండ్' అని కామెంట్ చేశారు. నాపై చాలా రూమర్స్ వచ్చాయి. ఎన్నో అబద్ధాలు వ్యాప్తి చెందాయి. అవన్నీ నిజం కాదని చాలా సార్లు బయటకు వచ్చి చెప్పాలని అనిపించింది. కానీ చెప్పడం వల్ల ప్రయోజనం ఏమీ ఉండదని ఆగిపోయాను' అంటూ సామ్ చెప్పుకొచ్చింది.

## ఇక్కడ ప్రతిదీ కష్టమే : కృతిసనన్

ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చితనకంటూ ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కృతిసనన్. తెలుగులో మహేశ్ బాబుతో వన్ నేనొక్కడినే, నాగచైతన్యతో దోచెయ్ సినిమాల్లో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీపైనే ఫోకస్ పెట్టిందని తెలిసిందే. ఈ బ్యూటీ 2024 ఈవెంట్‌లో సందడి చేసింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో ఇండస్ట్రీలో నెపోటిజమ్ (బంధు ప్రీతి)తోపాటు తన డ్రీమ్ రోల్ ఏంటో చెప్పుకొచ్చింది. డ్రీమ్ రోల్ గురించి మాట్లాడుతూ.. నాకు సూపర్ ఉమెన్ పాత్ర చేయాలని ఉంది. పూర్తిగా నెగెటివ్ పాత్రలో నన్ను నేను ఆవిష్కరించుకోవాలనుకుంటున్నానని చెప్పింది. నెపోటిజమ్‌కు ఇండస్ట్రీ పెద్దగా బాధ్యత వహించదని నేను భావిస్తున్నా. కానీ ఈ విషయంలో మీడియా, ప్రేక్షకులు చాలా కీలక పాత్ర పోషిస్తారు. కొందరు స్టార్ కిడ్స్ పట్ల మాత్రం మీడియా ఎలా వ్యవహరిస్తుందో ప్రేక్షకులు చూడాలనుకుంటారు. ప్రేక్షకులు ఆ స్టార్ కిడ్స్ పట్ల ఆసక్తి చూపించడం వల్ల వారితో సినిమా చేయాలని ఇండస్ట్రీ భావిస్తుంది. ఇది ఒక సర్కిల్ అని నేననుకుంటున్నానంది.

మీరు ప్రతిభావంతులైతే ఇండస్ట్రీకి చేరుకుంటారు. ప్రతిభావంతులు కాకపోతే, ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వలేకపోతే, అక్కడికి చేరుకోలేరు. నేను వచ్చినప్పటి నుంచి ఇండస్ట్రీ నాకు సాదర స్వాగతం పలికింది. మీరు సినిమా బ్యాక్ గ్రౌండ్ నుంచి రానప్పుడు.. మీరు కోరుకున్నది అందుకునేందుకు సమయం పడుతుంది. మ్యాగజైన్ కవర్‌లో చోటు సంపాదించుకోవడానికి కూడా టైం పడుతుంది.





## భయపెట్టేందుకు వస్తున్న వేదిక

బాణం, రూలర్, శివలింగ, కాంచన 3 సినిమాలతో టాలీవుడ్‌లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది వేదిక . ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉండగా.. వీటిలో ఒకటి ఫియర్. ఈ సినిమాకు లక్ష్మీ లక్ష్మణ్ నిర్మాత హరిత గోగినేని కథనందిస్తూ దర్శకత్వం వహిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా.. చీకట్లో ముఖంపై చేతులు పెట్టుకొని భయంగా కనిపిస్తున్న లుక్ ఇప్పటికే సినిమాపై అంచనాలు పెంచుతోంది. కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. భయంకరమైన ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి ధైర్యంగా మిమ్మల్ని మీరుసిద్ధం చేసుకోండి. వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ఏఆర్ అభి నిర్మిస్తుండగా.. సుజాత రెడ్డి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. ఆండ్రీవ్ బాబు సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు.

## ఆయన నాకు తండ్రిలాంటి వారు : మోహిని





ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక రెహమాన్ దంపతులు విడాకులు ప్రకటించిన గంటల వ్యవధిలోనే రెహమాన్ మ్యూజిక్ బృందంలోని బాసిస్ట్ మోహినీ దే కూడా తన భర్తతో విడాకులు ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఇద్దరి మధ్య సంబంధం ఉందని అందుకే విడాకులు తీసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. దీనిపై మోహిని మరోసారి స్పందించారు. రెహమాన్ తనకు తండ్రిలాంటి వారని చెప్పుకొచ్చారు. తనది, రెహమాన్ కుమార్తెలది ఒకే వయసు అని.. ఆయనెప్పుడూ తనని కుమార్తెలానే చూసేవారని తెలిపింది. ఎనిమిదేళ్లుగా ఆయన బృందంలో పనిచేస్తున్నట్లు తెలిపింది. రెహమాన్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని స్పష్టం చేసింది. ఆయన తనకు తండ్రితో సమానమని స్పష్టం చేసింది. తన కెరీర్‌లో ఆయన కీలక పాత్ర పోషించారని వివరించింది. అలాంటి తమపై ఇలాంటి వార్తలు రావడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి సున్నితమైన అంశాల్లో సానుభూతి లేకుండా నిందలు వేయడం సరికాదని పేర్కొంది. ఇక్కడితో ఈ రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టి.. తమ గోప్యతను గౌరవించాలని కోరింది. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేసింది. ఏఆర్ రెహమాన్ 1995లో సైరా భానును వివాహం చేసుకున్నారు. ఇద్దరి మధ్య ఏర్పడిన మనస్పర్థల కారణంగా ఈ జంట విడిపోతున్నట్లు ఇటీవలే ప్రకటించారు. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారంతో ముగింపు పలికారు. ఇక ఈ దంపతులకు ఖతీజా, రహీమా, అమీన్ అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ముగ్గురు పిల్లలకు పెళ్లయ్యింది. వైవాహిక బంధంలో ఏర్పడిన భావోద్వేగ క్షణం తర్వాత ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఏఆర్ రెహమాన్ న్యాయవాది తెలిపారు. ఒకరిపై ఒకరికి అమితమైన ప్రేమ ఉన్నా.. ఉద్రిక్తలు, ఆందోళనలు వారి మధ్య గ్యాప్‌ను పెంచాయని.. ఆ అగాధాన్ని పూడ్చేందుకు ఎవరు కూడా సిద్ధంగా లేరన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com